ప్రజాశక్తి

శనివారం 3 ఫిబ్రవరి 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా



సిఎం జగన్మోహనరెడ్డిని కలిసిన తిరుపతిరావు, చిత్రంలో జోగి రమేష్, కేశినేని నాని తదితరులు

ఎంఎల్ఎ వసంతకు అధిష్ఠానం ఝలక్

వైసిపి మైలవరం ఇన్చార్జిగా జడ్‌పిటిసి తిరుపతిరావు నియామకం

ప్రజాశక్తి - మైలవరం, ఇబ్రహీంపట్నం : మైలవరం ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాద్‌కు వైసిపి అధిష్టానం షాకిచ్చింది. ఆయన పార్టీ మారతారని గత కొద్దిరోజులుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి. నియోజకవర్గ ఇన్చార్జిగా మైలవరం జడ్‌పిటిసి సభ్యులు స్వర్ణాల తిరుపతిరావును నియమించింది. ఆయన పేరును ఖరారు చేస్తూ శుక్రవారం రాత్రి వైసిపి అధిష్టానం జాబితా విడుదల చేసింది. జాబితా విడుదలకు ముందు...మంత్రి జోగి రమేష్, విజయవాడ ఎంపి కేశినేని నాని, మైలవరంనకు చెందిన మరికొందరు వైసిపి నేతలతో తిరుపతిరావు కలిసి తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సిఎం వై.ఎస్.జగన్మోహనరెడ్డిని కలిశారు. మొదటినుంచీ ఆయన మంత్రి జోగి రమేష్ అనుచరుడిగా ఉన్నారను. ఆయన ఎంపికలో మంత్రి జోగి చక్రం తిప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మైలవరం రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. గత కొద్దిరోజులుగా ఎంఎల్ఎ వసంత పార్టీ వ్యవహారాల పట్ల స్తబ్దుగా ఉన్నారు. అప్పట్లో పెడన ఎంఎల్ఎ, మంత్రి జోగి రమేష్, మైలవరం ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాద్ మధ్య నెలకొన్న ఆధిపత్యపోరు, గ్రూపు తగాదాలు ఆ పార్టీలో చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ (మిగతా 6లో)

నూతన డిఆర్ఒ శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా డిఆర్‌ఒగా శుక్రవారం వల్లభనేని శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని తన ఛాంబర్లో ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నూతన డిఆర్‌ఒకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఎపి ట్రాన్స్‌కో అడిషనల్ సెక్రటరీగా పనిచేసిన శ్రీనివాసరావు బదిలీపై ఇక్కడికి ఆర్‌డిఒగా వచ్చారు. నూతన డిఆర్‌ఒ శ్రీనివాసరావు మాట్లాడుతూ కలెక్టర్ డిల్లీరావు నేతత్వంలో అన్ని విధాలా జిల్లాను అభివద్ధి పథంలో నడిపించేందుకు కషిచేస్తానని చెప్పారు.

అవినీతికి అడ్డాగా

గన్నవరం 'రెవెన్యూ'

- భూ పంపకాలు జరుపుకున్న కుటుంబ సభ్యులకు వేధింపులు
- ఆన్‌లైన్లో నమోదుకు రూ.7 లక్షలు వసూలు
- మరికొంత భూమిని నమోదు చేయకుండా కాజేసేయత్నం

ప్రజాశక్తి - గన్నవరం

రెవెన్యూ జమానా అవినీతి ఖజానా అన్నమాట గన్నవరం రెవెన్యూ కార్యాలయంలో కొంతమంది అధికారులకు అతికినట్టు సరిపోతుంది. ఈ కార్యాలయంలో నిన్నటి వరకు పనిచేసిన తహశీల్దారు, ఆర్ఐ, మరి కొంతమంది సిబ్బందితోపాటు సర్వేయర్ల వరకు రైతుల నుండి లక్షల్లో సొమ్ము దండుకొని జేబులు నింపుకున్నారని సీఎంఒ కార్యాలయానికి కూడా ఫిర్యాదులు వెళ్లాయి. స్పందనలో జిల్లా కలెక్టర్‌కు కూడా బాధితులు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి బాధితుల కథనం ఇలా ఉంది. గన్నవరం మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన టి.కోటేశ్వరరావు, ఆయన కుమారులు మద్దిరామయ్య, గోపాలకష్ణకు సర్వే నెంబరు 124/1లో ఐదెకరాల భూమి ఉంది. ఈ భూమిని ఇటీవల కోటేశ్వరరావు తన కుమారులకు రెండెకరాల చొప్పున ఇచ్చి ఎకరం భూమిని తన పేరిట ఉంచుకున్నాడు. ఈ వివరాలను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలని రైతులు రెవెన్యూ అధికారులను కోరారు. కుమారులిద్దరితో రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగాడు. నాలుగు నెలలపాటు తహశీల్దారు చుట్టూ ప్రదక్షిణలు చేశాడు. దీంతో తహశీల్దారు...మీ సమస్యను ఆర్ఐ దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. ఈనేపథ్యం లో కోటేశ్వరరావుతోపాటు ఆయన కుమారులు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) ను సంప్రదించారు. "మీ భూమి వివరాలు ఆన్లైన్లో ఎక్కాలంటే రూ.7 లక్షలు ఇవ్వాలి" అని ఆర్ఐ బేరం పెట్టాడు. ఈనగదులో తనకు రూ.2 లక్షలు, తహశీల్దార్‌కు రూ.5 లక్షలు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పాడు. దీంతో బాధితులు రూ.6.05 లక్షలను నగదు రూపంలో ఆర్ఐకి చెల్లించారు. మరో రూ.95 వేలను ఆర్ఐ సూచిం చిన నెంబరుకు ఫోన్ పేకు చేశారు. గత ఏడాది నవంబరు 7న ఈ నగదును చెల్లించారు. రెండు రోజుల అనంతరం "ఆన్‌లైన్లో పేర్లు నమోదయ్యాయి, చూసుకోండి" ఆర్ఐ చెప్పాడు. దీంతో గోపాలకష్ణ, మద్దిరామయ్య సచివాలయానికి వెళ్లి ఆర్ఒఆర్ కాపీలను తీసుకున్నారు. ఇద్దరి పేరున రెండేసి ఎకరాల చొప్పున, తండ్రి పేరున ఎకరం భూమి ఉన్నట్లుగా వచ్చింది. గత ఏడాది డిసెంబరు 14న వీరు మళ్లీ ఆన్లైన్లో పరిశీలించగా, మద్దిరామయ్య పేరున ఉండాల్సిన రెండెకరాల భూమికి బదులుగా 86 సెంట్లే ఉంది. మిగతా పొలాన్ని మరో ముగ్గురి పేరు మీద పెట్టారు. దీంతో అన్నదమ్ములిద్దరూ తహశీల్దారును కలిసి చెప్పినా ఆయన స్పందించలేదు. మళ్లీ బేరం పెట్టేందుకు ఆర్ఐ సిద్ధమయ్యాడు. అయితే జరిగిన తప్పును రెవెన్యూ రికార్డుల్లో సరి చేస్తామని, విషయం బయటకు రానివ్వద్దని అధికారులు వారిద్దరికీ సర్దిచెప్పారు. కానీ సరిచేయలేదు. అంతటితో ఆగకుండా రెవెన్యూ రికార్డుల్లో చూపని భూమిలో 20 సెంట్లను వదులుకోవాలని రైతులకు ఉచిత సలహా ఇచ్చారు. అలా 20 సెంట్లు వదులుకుంటేనే మిగతా భూమికి హద్దులు చూపిస్తామని చెప్పారు. అందుకు అవసరమైతే మరికొంత డబ్బు కూడా ఇవ్వాల్సి ఉంటుందని బేరం పెట్టారు.

బెదిరింపులకు దిగిన రెవెన్యూ అధికారులు

ఈ క్రమంలో తమకు జరిగిన అన్యాయంపై మద్దిరామయ్య, గోపాలకష్ణ స్పందనలో ఫిర్యాదు చేశారు. దీంతో రెవెన్యూ అధికారులు వారి వద్దకు వెళ్లి తెల్లకాగితంపై సంతకం చేస్తే అడంగల్లో మీ పేర్లు మారుస్తామని బెదిరింపులకు (మిగతా 6లో)

ఆర్‌డిఒ విచారణ ?

ఈఅవినీతి వ్యవహారంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గుడివాడ ఆర్‌డిఒ విచారణ చేపట్టినట్లు తెలిసింది. రెవెన్యూ అధికారులను తన కార్యాలయానికి పిలిపించుకుని వివరాలు సేకరిస్తున్నట్లు తెలిసింది. అయితే కొంతమంది రాజకీయ నాయకుల సహాయంతో ఈవ్యవహారం నుంచి బయటపడేందుకు రెవెన్యూ అధికారులు శతవిధాలా ప్రయత్నిస్తున్నారని తెలిసింది. అంతేగాక ఈ వ్యవహారంలో మరి కొంతమంది అధికారుల పాత్ర కూడా ఉన్నట్లు తెలిసింది.

రూ.7 లక్షలు ఇచ్చాం : రైతు గోపాలకృష్ణ

తమ భూమిని ఆన్లైన్లో ఎక్కించడానికి రెవెన్యూ అధికారులకు రూ.7 లక్షలు ఇచ్చాం. డబ్బులు ఇస్తేనే ఆన్లైన్లో ఎక్కిస్తామని చెప్పారు. తహశీల్దారు చెప్పి ఆర్ఐ ఉదయ్ వద్దకు మమ్ములను పంపారు. ఆయన తమతో మాట్లాడి డబ్బులు తీసుకున్నారు. కానీ సక్రమంగా పనిచేయకుండా మరింతగా డబ్బులు డిమాండ్ చేశారు. తన భూమిలో 20 సెంట్లు కాజేయడానికి ప్రయత్నించారు. ఇందులో ఆర్ఐతోపాటు ఇద్దరు అధికారుల పాత్ర కూడా ఉంది. జిల్లా అధికారుల సర్వతో ఆన్లైన్లో తమ 5 ఎకరాల భూమిని ఎక్కించారు. కానీ సర్వే చేసి మార్కింగ్ చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదును ఉపసంహరించుకోవాలని, అందుకోసం రూ.14 లక్షలు ఇస్తామని రెవిన్యూ అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. రాత్రి వేళల్లో ఫోన్లు చేసి బెదిరింపులకు దిగుతున్నారు.

పశ్చిమ సీటివ్వకపోతే తీవ్ర పరిణామాలు

- టిడిపి అధిష్టానానికి జలీల్‌ఖాన్ హెచ్చరిక
- పశ్చిమంలో భారీ ర్యాలీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తనకు పశ్చిమ సీటు కేటాయించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని టిడిపి నేత, మాజీ ఎంఎల్ఎ జలీల్‌ఖాన్ ఆ పార్టీ అధిష్టానాన్ని హెచ్చరించారు. టిడిపి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీటు తనకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆయన భారీ ర్యాలీ నిర్వహించారు. తన ఇంటి వద్ద నుండి ర్యాలీని ప్రారంభించి నియోజకవర్గం మొత్తం తిరిగారు. ఈ ర్యాలీ పంజా సెంటర్, బిఆర్‌పి రోడ్డు, వించిపేట, మహంతిపురం, కొత్తపేట ప్రాంతాల మీదుగా సాగింది. ఆ పార్టీకి చెందిన మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జలీల్‌ఖాన్ మీడియాతో మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం ముస్లిముల సెంటిమెంట్ అన్నారు. టిడిపి, జనసేన పొత్తు ఉన్నా తనకే సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. పొత్తులో ఉన్న జనసేనకు మరోచోట ఇవ్వాలన్నారు. ముస్లిములకు అండగా ఉంటూ వారి అభివద్ధి, సంక్షేమానికి తాము నిరంతరం కషి చేస్తున్నామన్నారు. మరోవైపు టిడిపి నేత, మాజీ ఎంఎల్ఎ బుద్దా వెంకన్న కూడా తనకే సీటు కేటాయించాలని కోరుతూ గురువారం దుర్గగుడి వరకూ వరకూ పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించిన విషయం విధితమే.

ర్యాలీలో జలీల్‌ఖాన్

సానుకూల ఆలోచనలు మానవ విలువలకు అద్దం

'పాజిటివ్ ఎథీజం' ఆవిష్కరణలో కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సానుకూలంగా ఆలోచించే ఏవ్యక్తి అయినా దేవుడున్నాడు, లేడనే విషయంతో సంబంధం లేకుండా సమాజంలోని వ్యక్తుల ప్రయోజనాల కోసమే పనిచేస్తారని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. భారతదేశ నాస్తికోద్యమ పితామహుడు గోపరాజు రామచంద్రరావు (గోరా) ఐదు దశాబ్దాల క్రితం 1972లో రచించిన ఆంగ్ల పుస్తకం "పాజిటివ్ ఎథీజం" తెలుగు అనువాదాన్ని శుక్రవారం నగరంలోని బెంజ్‌సర్కిల్ సమీపంలో గల నాస్తిక కేంద్రంలో కలెక్టర్ డిల్లీరావు ఆవిష్కరించారు. ఈసందర్భంగా డిల్లీరావు మాట్లాడుతూ దేశంలో నాస్తికోద్యమానికి గోరా చిరునామాగా నిలిచారన్నారు. దైవత్వం అనేది వ్యక్తులకు ఆపాదించడాన్ని వ్యతిరేకించడమే నాస్తికత్వానికి ఆలంబన అని గోరా గాఢంగా నమ్మేవారన్నారు. సమాజంలోని వ్యక్తుల ప్రయోజనాలను కాపాడలేని వారిని విగ్రహాల రూపంలో ఆరాధించడం తప్పుడు అభిప్రాయమని నమ్మిన ఎంతోమందిని ఆ రోజుల్లోనే గోరా చాలా ప్రభావితం చేశారని గుర్తుచేశారు. అంతిమంగా సంఘ ప్రయోజనాలను కాపాడటమే నాస్తికత్వానికి ఉన్న అతి పెద్ద లక్ష్యంగా ఆయన సాగించిన ఉద్యమం నేటికీ నిరాఘాటంగా కొనసాగడం, ఈ ఉద్యమాన్ని వారి కుటుంబ సభ్యులు మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ప్రయత్నాలు చేయడం అభినందనీయమన్నారు. సమాజంలో మనుషులకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఆ సమస్యకు పరిష్కారం వెతికేందుకు హేతుబద్ధంగా ఆలోచించడమే నాస్తికత్వానికి పునాది అన్నారు. హేతుబద్ధత లేకుండా ఆలోచించి సమస్య పరిష్కారం కాని పక్షంలో ఏదో ఒక అతీంద్రియ శక్తి ఉందని నమ్మడమే ఆస్తికత్వమన్నారు. దశాబ్దాల క్రితమే గోరా సమాజంలో చైతన్యం తెచ్చేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. సాధ్యమైనంత వరకు స్వతంత్ర భావాలతో జీవితాన్ని, ముఖ్యంగా ఆర్థిక పరంగా మన మీద మనమే ఆధారపడాలన్నదే నాస్తికత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి మానవుడు తన దైనందిన జీవితంలో చేసే పనులకు వాస్తవికతను జోడించి ఆలోచిస్తే అర్థమౌతుందని, ఫలితం మనం చేసే పనులద్వారా జరుగుతుందని, అప్పుడు దైవం దేవుడు అనే మాటలపై ఆలోచన ఉండదని అన్నారు. ఈక్రమంలోనే కొంతమంది వ్యక్తులు తాము దైవాంశ సంభూతులమని నమ్మించేందుకు చేసిన ఎన్నో ప్రయత్నాలను నాస్తికవాదం తిప్పికొట్టిందన్నారు. త్రిపురనేని రామస్వామి, గోపీచంద్, కొడవడిగంటి కుటుంబరావు, గుడిపాటి వెంకటాచలం (మిగతా 6లో)

'పాజిటివ్ ఎథీజం'ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ డిల్లీరావు, చిత్రంలో డాక్టర్ సమరం

రెవెన్యూ, పోలీసు అధికారుల బదిలీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్రంలో బదిలీల పర్వం సాగుతుంది. ఇందులో భాగంగా ఇబ్రహీంపట్నం తహశీల్దార్ శ్రీనివాసరావు సర్వీస్ ప్రాతిపదికన బదిలీ కానున్నారు. ఆయన కాకినాడ జిల్లా రౌతులపూడి మండలానికి తహశీల్దార్‌గా బదిలీ అవ్వనున్నారు. ఇబ్రహీంపట్నం తహశీల్దార్‌గా బిఎస్వీఎస్ఆర్ఎల్ సాయి రాజు రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మూలపాడు సెక్టార్ ఎస్సైగా పనిచేస్తున్న ఆర్.ధర్మరాజు, గుంటుపల్లి సెక్టార్ ఎస్ఐగా పనిచేస్తున్న జి.విజయలక్ష్మి బదిలీ కానున్నారు. ఆర్.ధర్మరాజు చందర్లపాడు ఎస్ఐగా బదిలీ కానుండగా జి.విజయలక్ష్మి కాకినాడ వన్‌టౌన్‌కు బదిలీ అయ్యారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - మైలవరం : అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రీజనల్ ఫైర్ ఆఫీసర్ ఈ స్వామి అన్నారు. రానున్న వేసవి దృష్ట్యా ఫైర్‌కు సంబంధించి సిబ్బంది సమాయత్తమయ్యేలా శుక్రవారం సాధారణ తనిఖీల్లో భాగంగా స్థానిక అగ్నిమాపక కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా బేసిక్ ఫైర్ ఫైటింగ్ లెర్నింగ్ అనే కార్యక్రమం ద్వారా మూడు రోజులపాటు అవగాహన కల్పిస్తామన్నారు. ఎక్కడైనా ఫైర్ జరిగినప్పుడు అవగాహన ఉంటే నష్టాన్ని నివారించొచ్చన్నారు. సంవత్సర కాలంలో ఎక్కువగా గ్యాస్ ప్రమాదాలే జరుగుతున్నాయన్నారు. నోటిఫికేషన్ ద్వారా అవసరమైన సిబ్బందిని తీసుకోవడం జరుగుతుందని, ప్రస్తుతం హోంగార్డుల సేవలను వినియోగించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఊర చెరువు అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ఊర చెరువు అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలోని జరుగుతున్న అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని భయంతో ప్రతిదానిలో ఏదో ఒక తప్పు జరుగుతుందని ప్రచారం చేస్తూ కోర్టులో కేసు వేస్తున్న ప్రతిపక్ష పార్టీలందరికీ చెంప పెట్టుగా చెరువుపై వేసిన కోర్టు కేసును కొట్టివేసి, అభివృద్ధిని అడ్డుకునే వారందరికీ కోర్టు సరైన సమాధానం చెప్పిందని, ఇక అభివృద్ధితో పాటు వచ్చే ఎన్నికల్లో సామినేని ఉదయభాను, వైసిపి విజయాన్ని ఎవరూ ఆపలేరని హెచ్చరించారు. చెరువు చుట్టూ మొక్కలతో పాటు గ్రిల్స్ ఏర్పాటు చేస్తున్నామని, లైటింగ్ తదితర పనులు వేగవంతం చేస్తామని తెలిపారు.

కోతుల సమస్యను పరిష్కరించాలని రోడ్డుపై బైఠాయింపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: కోతుల సమస్య పరిష్కరించాలని కోరుతూ మండలంలోని షేర్ మహమ్మద్ పేట మహిళలు శుక్రవారం గ్రామపంచాయతీ సచివాలయం వద్ద జగ్గయ్యపేట వెళ్లే రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు కోతుల సమస్య పరిష్కరించాలని, కోతుల బెడద నుండి తమను రక్షించాలని, కోతుల సమస్యపై అలసత్వం వహిస్తున్న పంచాయితీ అధికారుల నిర్లక్ష్యం నశించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ కోతులు సమస్య ప్రబలంగా ఉందని, కోతులు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి అనే తేడా లేకుండా ఇండ్లపై కోతులు మూకుమ్మడిగా దాడులు చేస్తున్నాయని, చిన్న పిల్లలను, వృద్ధులను, మహిళలను సైతం కరుస్తూ అలజడి సృష్టిస్తున్నాయని, ఇంట్లో ఏ వస్తువులైనా తీసుకెళ్లిపోతున్నాయని తమ ఇండ్ల ముందు కర్రలు పట్టుకొని ఉండాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు. తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి కోతుల సమస్య పరిష్కరించాలని కోరారు. గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు లక్ష్మి, అన్నపూర్ణ, శ్రీదేవి, ఉమా, కోటేశ్వరి, నదియా, పద్మ, షేక్ జాన్ బాషా, కోటా కష్ణ, ఎస్ రామనాథం, దంతాల వెంకటేశ్వర్లు, పుట్టం పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న మహిళలు

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - చందర్లపాడు : ఎన్టీఆర్, చందర్లపాడు, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎంఇఒకు వినతిపత్రం అందజేశారు. సిఐటియు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రూ10 వేలు వేతనం అమలు చెయ్యాలని, ప్రతి నెలా 5వ తేదీ లోపు వేతనాలు, బిల్లులు చెల్లించాలని, రేషనలైజేషన్ పేరుతో స్కూల్స్ విలీనం చేయడం వల్ల ఉపాధి కోల్పోతున్న మిడ్డే మీల్స్ వర్కర్లకు ఉపాధి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన చందర్లపాడు అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల స్వరూప, మాడుగుల సుందరమ్మ, కొండ్రు సరోజిని, కస్తాల అరుణ, ఎస్.కె నభి, ఎస్.కె నభియాన, కురిసె రత్నమాల, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - నందిగామ : జగనన్న పాలనలో గ్రామీణ ప్రాంతాలు.. అభివృద్ధికి చిరునామాలు అని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం రామన్నపేట గ్రామంలో ఎన్ఆర్ఇఎం నిధులు రూ.40 లక్షలతో మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్‌రావు శంకుస్థాపన చేశారు. ఎంఎల్ఎ రామన్నపేట గ్రామంలో రూ.10 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. లింగాలపాడు గ్రామంలో జెడ్.పి నిధులు రూ.5 లక్షల నిధులతో సీసీ డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. నందిగామ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఎంఎల్ఎ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లినేని శ్రీనివాసరావు, పారుపల్లి హరిబాబు, గ్రామ సర్పంచి బొల్లినేని పద్మజ, పిహెచ్‌సి వైద్య అధికారి, చందర్లపాడు జడ్పీటీసీ ముక్కపాటి నరసింహారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు

5న టెన్త్ మోడల్ పరీక్ష

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న పదోతరగతి మోడల్ పరీక్ష సంబంధించిన వాల్‌పోస్టర్లను కొండపల్లిలోని క్రాంతి హైస్కూల్‌లో విడుదల చేశారు. కరెస్పాండెంట్ మురళి, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం.సోమేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయక్ చేతుల మీదగా మోడల్ పరీక్ష వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయిక్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం 'ప్రజ్ఞా వికాసం' పేరుతో మోడల్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. తాము నిర్వహిస్తున్న పరీక్షలో పదోతరగతి విద్యార్థులు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ పరీక్ష 5న సోమవారం నిర్వహించనున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.25, అని మధ్యాహ్నం 2గంటల నుండి 3-30 నిమిషాల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. విద్యార్థుల్లో మనోధైర్యాన్ని నిలిపేందుకు ప్రముఖ విద్యావేత్త, కష్ణా, గుంటూరు గ్యాడ్యుయేట్ ఎం.ఎల్.సి. కె.ఎస్.లక్ష్మణరావు పర్యవేక్షణలో ఈ పరీక్ష ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం.సోమేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయిక్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పరీక్ష పేపర్లు విడుదల చేస్తున్న దృశ్యం

16న 'హిట్ అండ్ రన్' కేసు రద్దు చేయాలని సమ్మె

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : దేశవ్యాప్తంగా డ్రైవర్లకు ఉరితాడుగా మారిన భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 106 (2) హిట్ అండ్ రన్ కేసు రద్దు చేయాలని 16న చేయనున్న సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు కార్యదర్శి ఎం.మహేష్ పిలుపునిచ్చారు. కొండపల్లి గ్యాస్ అండ్ ఆయిల్ కంపెనీలో వేలమంది డ్రైవర్లతో కొండపల్లి పారిశ్రామిక వాడలో ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, ఐఒసిఇఎల్ గ్యాస్ అండ్ ఆయిల్ కంపెనీలో సమ్మె నోటీసులు ఇచ్చినట్లు అందజేశారు. భారత ప్రభుత్వం ఇండియన్ పీనల్ కోడ్ ఐపిసి ఎవిడెన్స్ యాక్ట్ క్రిమినల్ ప్రొసీజర్ యాక్ట్ స్థానంలో కొత్త చట్టాలు తెచ్చిందన్నారు. రవాణా యాజమాన్యం సంఘాలు, కార్మిక సంఘాలతో ఎలాంటి సంప్రదింపులు చర్చలు జరపకుండా కనీసం పార్లమెంట్‌లో చర్చ లేకుండా ఏకపక్షంగా బిల్లు ఆమోదించడంతో దాన్ని వ్యతిరేకిస్తూ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్పీసీఎల్ ఆయిల్ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ ఎస్ సుందరరావు, హెచ్పీసీఎల్ గ్యాస్ డ్రైవర్స్, యూనియన్ నాయకులు, గోపాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

16న గ్రామీణ బంద్

కేంద్రంలో వున్న బిజెపి అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మికులు యిచ్చిన గ్రామీణ భారత్ బంద్‌కు మద్దతుగా ఎన్టీఆర్ జిల్లాలో సమ్మెను నిర్వహించడం జరుగుతుందని, ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం స్థానిక వెలగా లక్ష్మణరావు భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్‌లు తీసుకురావడం, ఉపాధిహామీ పథకం నిధులు తగ్గించి ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేయడంపై వ్యతిరేకత వ్యక్తమవుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు ముఖ్య జమలమ్మ జిల్లా సహాయ కార్యదర్శి పానెం ఆనందరావు, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్.హస్సాన్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమ్మెకు సిద్ధమవ్వాలని పిలుపునిస్తున్న కళ్యాణ్

అభివృద్ధికి నిధులు మంజూరు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: తిరుమల తిరుపతి దేవస్థానం నుండి జగ్గయ్యపేట పట్టణంలోని రూ.2.5 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న టిటిడి కల్యాణ మండపనికి మరొక కోటి రూపాయలు అదనంగా మంజూరయ్యాయని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే వేదాద్రిలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ సత్రం మరమ్మతులకు 2 కోట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపానికి మంజూరైన నిధులతో డైనింగ్ హాలు, కిచెన్, వాటర్ సంపు తదితర పనులు చేపడుతున్నట్లు వివరించారు. వేదాద్రి ఆలయ సత్రాన్ని రూ 2కోట్లతో పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయడంతో పాటు అదనంగా 14 ఏసీ గదులు, వాటర్ సంపు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తాను జగ్గయ్యపేట నియోజకవర్గంలో అన్ని దేవాలయాలకు మరింత ఆధ్యాత్మిక శోభను తెచ్చేందుకు కషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

తిరుపతమ్మ ఆలయంలో సామినేని

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రంగుల మహోత్సవానికి పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ వారి సహ దేవతలు జగ్గయ్యపేట విచ్చేయుచున్న సందర్భంగా ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను మండలంలోని చిల్లకల్లు సమీపంలో దేవతామూర్తులను శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాత్రికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు, వైసిపి నాయకులు వడేఘర్ సూర్య ప్రకాష్, మున్సిపల్ అధికారి తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సి రంగుల మార్పు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఆయుష్మాన్ భారత్ కింద కేంద్ర ప్రభుత్వ నిధులతో కొండపల్లిలో ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణం చేశారు. నిర్మించిన భవనాలకు వైసిపి రంగులు వేయడంపై మైలవరం నియోజకవర్గ బిజెపి నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలుమార్లు మున్సిపల్ కమీషనర్, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఎట్టకేలకు కొండపల్లి మున్సిపాలిటీ అధికారులు హెల్త్ సెంటర్ భవనానికి రంగులు మార్పించారు.

ముఠా కార్మికుల నూతన కమిటీ

ప్రజాశక్తి - మైలవరం : జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామంలో నూతన ముఠా కమిటీ ఏర్పాటైంది. జి.కొండూరు మండల సిఐటియు కార్యదర్శి కె.బాలకృష్ణ ఆధ్వర్యంలో వెలగలేరు గ్రామంలో శుక్రవారం ముఠా కార్మికుల సమావేశం జరిగింది. ఎర్రగుంట కోటయ్య యూనియన్ గౌరవ అధ్యక్షులుగా, మేస్త్రీగా వంగూరి బాబురావు, 2వ మేస్త్రిగా షేక్ సాయిబాబా, 3వ మేస్త్రీగా గొర్రె సుబ్బారావును, 13 మందితో కూడిన నూతన కమిటీని ఎన్నుకున్నారు. 20 మందితో కూడిన ముఠా కొనసాగిస్తూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ ముఠా యూనియన్ కార్మికులు కొందరు వారి స్వార్థ ప్రయోజనాలకు పనులకు రానివ్వకుండా అడ్డుకుంటున్నారని ఇది తగదని, ముఠాలో పనిచేస్తున్న కార్మికులందరినీ కొనసాగించాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ధనంబోర్డు కాలనీకి చెందిన యర్రపాటి కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, దేసినేని నాగులు అధికార వైసిపిని వీడి టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సమక్షంలో టిడిపిలో చేరారు. జగ్గయ్యపేట పట్టణం 12వ వార్డు కౌన్సిలర్ వేదులాపురి అలేఖ్య సైదా, చిలకల్లు రాధా రంగ మిత్రమండలి కూనపురెడ్డి సూరిబాబు ఆధ్వర్యంలో చేరారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : రాధానగర్‌లో సెవెన్ బ్లాక్ అపార్ట్‌మెంట్స్ కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. నిత్యం పిల్లలు, వృద్ధులు మహిళలు రాకపోకలలో ఆ ప్రాంతం రద్దీగా ఉంటుంది. కిందకి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి దాని చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

సిపిఎం నిధికి చేయూతనివ్వండి

- రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : ప్రజా ఉద్యమాలు సాగించే సిపిఎంకు ఆర్థిక చేయూతనందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో అన్ని పార్టీలు పోటీపడి ఓటర్లకు డబ్బు ఎరవేస్తున్నాయని, కానీ అందుకు విరుద్ధంగా సిపిఎం ప్రజల నుండే నిధి వసూళ్లకు పూనుకుని ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపడుతోందని అన్నారు. ఇదే సిపిఎంకు, ఇతర పార్టీలకు ఉన్న తేడా అన్నారు. ప్రజా సమసలపై పోరాటాలే పార్టీ లక్ష్యమన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఎం కార్పొరేట్ నిధులు, ఎన్నికల బాండ్లు తీసుకోదన్నారు. ఇది ప్రజల పార్టీ అని, దానిని నడిపించి ఆదరిస్తున్నది సామాన్యులేనన్నారు. ప్రజల కష్టాల్లో పాలు పంచుకునే పార్టీకి ప్రజల కష్టార్జితంలో ఒక చిన్న మొత్తాన్ని విరాళంగా ఇచ్చి ప్రజా ఉద్యమాలను తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా గోడ పోస్టర్‌ను బాబూరావు ఆవిష్కరించారు. సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి రమణారావు, నాయకులు ఎస్ కె నిజాముద్దీన్, ఎం.ఎన్.పాత్రుడు, సిహెచ్ నాగార్జున. పిఎస్ఎన్ మూర్తి, చంద్ర కాంత్ పాల్గొన్నారు.

డిసిపి, ఎసిపిల బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లాలో శుక్రవారం పలువురు ఎసిపిలుగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్‌టిఆర్ జిల్లా కమిషనరేట్ రూరల్ డివిజన్ డిసిపిగా కె.శ్రీనివాస రావు బాధ్యతలు చేపట్టారు. ఆయన విశాఖపట్నం డిసిపిగా పనిచేస్తూ సాధారణ బదిలీలో భాగంగా ఆయన ఇక్కడికి వచ్చారు. ఎన్‌టిఆర్‌జిల్లా సౌత్‌జోన్ ఎసిపి డాక్టర్ బి.రవికిరణ్ బదిలీపై నందిగామ డివిజన్ ఎసిపిగా బాధ్యతలు స్వీకరించారు. అలాగే బదిలీపై వచ్చిన అమలాపురం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా దిశ డిఎస్పి ఎస్.మురళీమోహన్ మైలవరం డివిజన్ ఎసిపిగా బాధ్యతలు స్వీకరించారు. ఇంటెలిజెన్స్ డిఎస్‌పి డి.ఎన్. వి .ప్రసాద్ ఎన్‌టిఆర్ జిల్లా ఎసిపిగా బాధ్యతలు చేపట్టారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : మద్యం సేవించి వాహనాలు నడిపిన 26 మందికి న్యాయస్థానం జరిమానా విధించింది. శుక్రవారం 2వ, 4వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 26 కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులను ఎనిమిదవ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు.

భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని నిరసన

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : వైసీపీ ప్రభుత్వం ప్రజలకు హాని చేసే విధంగా తీసుకువచ్చిన నూతన భూహక్కు చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం న్యాయవాదులు,న్యాయవాదుల గుమాస్తాలు జిల్లా కోర్టులోని న్యాయ దేవత విగ్రహం ఎదుట నల్ల బెలూన్లతో ఎగురవేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, తుంగల హరిబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన భూహక్కు చట్టం ప్రజలకు ఎంతో హాని కలిగిస్తుందని ఈ చట్టాన్ని రద్దు చేసే వరకు ఉద్యమం ఆగదు అని పాలకులను హెచ్చరించారు. న్యాయవాదుల గుమస్తాల సంఘం ప్రధాన కార్యదర్శి, పి.వి ఫణి కుమార్ మాట్లాడుతూ ప్రజలకు నష్టం చేకూర్చే ఈ భూ హక్కు చట్టాన్ని రద్దు చేసే అంతవరకు ఎంతటి పోరాటానికైనా సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి, కొట్టే రఘురాం, న్యాయవాదులు, సర్వా లలిత కుమారి, లావణ్య, పుప్పాల ప్రసాద్, మాదివాడ వెంకట నరసింహారావు, జీవీఎల్ నరసింహారావు, నున్నా అరవింద్ కుమార్, గుండు ప్రకాష్ పాల్గొన్నారు.

నల్లబెలూన్లు ఎగురవేసి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

'జగనన్న ఆరోగ్య సురక్ష'లో వైద్య పరీక్షలు

ప్రజాశక్తి గుడ్లవల్లేరు : మండలంలోని కౌతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కూరాడ గ్రామ సచివాలయ ఆరోగ్య కేంద్రంలో వర్ధ "జగనన్నఆరోగ్య సురక్ష" రెండవ విడత కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. 401 మందికి అవసరమగు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి కళ్ళ జోళ్ళు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో దారపు శ్రీనివాస్, కూరాడ ఎంపీటీసీ కొండదాసు వీర వెంకట ప్రభాకరరావు, గ్రామ స్పెషల్ ఆఫీసర్ వి. దిలీప్ కుమార్, కౌతవరం పి.హెచ్.సి. వైద్యులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రతి ఇంటికి వైద్యం అందాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశ పెట్టారని హనుమంతపురం గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని హనుమంతపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొనమంచిలి మహేష్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ సొంటి వెంకటేశ్వరరావు, హనుమంతపురం గ్రామ కార్యదర్శి విజయ దుర్గ, కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మేరుగ బాలాజీ, ఆఫ్తాలిక్ అధికారి రాజేష్ కుమార్, తిలక్ రావు, రెహానా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పమిడిముక్కల మండలంలో మందులు అందిస్తున్న దృశ్యం

తాగు, సాగునీరందించాలని వినతి



ఇరిగేషన్ ఏఈ గణపతికి వినతి పత్రాన్ని అందిస్తున్న కృష్ణ ప్రసాద్, రైతులు

ప్రజాశక్తి-పెడన : నియోజవర్గంలోని శివారు గ్రామాల వరకు తాగునీరు, ఆరుతుడి పంటలకు సాగునీరు అందించాలని లేదంటే ఆందోళన చేస్తామని పెడన టిడిపి ఇంచార్జ్ కష్ణ ప్రసాద్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని బంటుమిల్లి మండలం సాగునీటి పారుదల శాఖ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు, రైతులతో రాస్తారోకోని నిర్వహించారు. ఈ సందర్భంగా కష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సముద్ర తీర ప్రాంతాలైన కత్తివెన్ను, బంటిమిల్లి మండలాలు ఆరుతడి పంటలకు సాగునీరు అందించకపోవడం దురదష్టమని అభివర్ణించారు. గత ఐదేళ్లుగా ఖరీఫ్ సాగే తప్ప రబీకి నోచుకోని రైతులకు కూడా ఒక తడుపు సాగునీరు అందించకపోవడం దురదష్టకరమన్నారు. రానున్న రోజుల్లో రైతులే ఈ ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. మరో నాలుగు రోజుల్లో పూర్తిస్థాయిలో సాగునీరు అందకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధతం చేస్తామని కష్ణ ప్రసాద్ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం నీటిపారుదల శాఖ ఏఈ బి బి బిబిఎన్ గణపతి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

దాడి కేసులో అసలు నిందితులను వదిలేయడం తగదు : టిడిపి

మాట్లాడుతున్న టిడిపి దళిత నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం : టిడిపి నాయకుడు రంగబాబుపై దాడి కేసు ఎటువంటి సంబంధం లేని చిరంజీవి అనే దళితుడిని నిందితుడిగా చూపడం వెనుక అంతర్యం ఏమిటని టిడిపి దళిత నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం గన్నవరంలో మీడియాతో టిడిపి దళిత నాయకులు మాట్లాడారు. దయ్యాల రాజేశ్వరరావు మాట్లాడుతూ సంబంధం లేని ఎస్సీ వ్యక్తి చిరంజీవిని కేసులో ఇరికించి అసలు నిందితులను వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దళితులంటే పోలీసులు, ప్రభుత్వానికి మరీ ఇంత చిన్నచూపా అని ప్రశ్నించారు. రంగబాబుపై హైదరాబాద్ కు చెందిన ముఠాతో దాడి చేయించిది ఎమ్మెల్యే వంశీ అని అందరికీ తెలుసుని పేర్కొన్నారు. సెక్షన్లను మార్చి ఎమ్మెల్యే వంశీకి అనుచరుల్లా పోలీసులు వ్యవహరించిన తీరు హాస్యాస్పదం అన్నారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, గొడ్డల్ల చిన్న రామారావు, ప్రధాన కార్యదర్శి బొడపాటి రవి, బడుగు ఝాన్సి,మండల ప్రేమ లీలా, ప్రభుదాసు, నిమ్మకూరు మధు, సొంగ సంతోష్,సుబ్బయ్య, బోకినల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఆటోలు ఢీకొని ఏడుగురికి గాయాలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి : పామర్రు-గుడివాడ రహదారిపై కొత్త పెద మద్దాలి వద్ద ఎదురెదు రుగా వస్తున్న ఆటోలు ఢీ కొన్న ఘట నలో ఏడుగురు ప్రయాణీకులు గాయా లపాలయ్యారు. శుక్రవారం జరిగిన ఈ ఘటనపై పామర్రు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొమరవోలు గ్రామానికి చెందిన ఏడుగురు పామర్రు ప్రార్థనామందిరానికి వచ్చేందుకు ప్రయాణీకుల ఆటోలో బయలుదేరారు. వీరి ఆటో కొత్తకురుమద్దాలి వద్దకు చేరుకున్న సమయంలో పామర్రు నుంచి గుడివాడ వైపు వెళుతున్న ట్రక్ ఆటో గోతులను తప్పించబోయి ప్రయాణీకుల ఆటోను వేగంగా ఢీ కొంది. ఆటోలోని ప్రయాణీకులంతా గాయాలపాలయ్యారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకుని క్షతగాత్రులను 108లో గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పామర్రు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి కేసు నమోదు చేశారు.

వాహనాలను నిర్లక్ష్యంగా నడపొద్దు : డిఎస్‌పి

వాహనాలను నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదాలను కొనితెచ్చుకోవద్దని గుడివాడ డిఎస్‌పి ఆటోడ్రైవర్‌లకు సూచించారు. పామర్రు శ్రీనివాసరెసిడెన్సీలో ఆటో డ్రైవర్లకు పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్‌పి మాట్లాడుతూ . సెల్‌ఫోన్ నడుపుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఆటో డ్రైవర్‌లు ఖాకీ యూనిఫాం ధరించాలని, ఆటోల్లో ప్రయాణీకులను పరి మితికి మించి ఎక్కించకూడదని తెలిపారు. వాహనాలకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ పి.సుభాకర్, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, ఆటోయూనియన్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి మోపిదేవి : ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన వారి కుటుంబ సభ్యులను అక్షయ డెవలపర్స్ అధినేత, జనసేన పార్టీ నియోజకవర్గ నేత మాదివాడ వెంకటకష్ణ పరామర్శించారు. మోపిదేవి మండలంలోని పెదప్రోలు గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ కత్తివెంటి సత్యనారాయణమూర్తి సతీమణి పద్మావతి గత రెండు రోజుల క్రితం అనారోగ్య కారణాలతో ఆకస్మికంగా మరణించారు. విషయం తెలుసుకున్న వెంకటకష్ణ శుక్రవారం సాయంత్రం పెదప్రోలులో సత్యనారాయణ మూర్తి తో పాటు కుమారులను పరామర్శించి, మతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ పార్టీ కన్వీనర్ బాచు శ్రీనివాసరావు, దోవారి మాధవ, మానికొండ లీలా కష్ణ, యడ్లపల్లి వెంకటేశ్వరరావు, బాచు డేవిడ్, యన్నం ముసలయ్య, బాచు రాము తదితరులు పాల్గొన్నారు. అలాగే మెరకనపల్లి పంచాయతీలో గల చిరువోలు గ్రామానికి చెందిన గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కర్రా శ్రీనివాసరావు మాతమూర్తి అలివేలి మంగమ్మ ఇటీవల మృతచెందగా శ్రీనివాసరావు పరామర్శించారు.

'సిద్ధం' సభను జయప్రదం చేయాలి : ఉప్పాల రాము

ప్రజాశక్తి-పెడన : ఏలూరులో శనివారం జరగనున్న సిద్ధం కార్యక్ర మానికి ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని నియోజకవర్గ వైఎస్ఆర్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పల రాము పిలుపునిచ్చారు. శుక్రవారం పట్నంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందే ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని సూచించారు.

ప్రజా సమస్యలపై దృష్టి : తహశీల్దార్

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ (విజయవాడ రూరల్) : మండల ప్రజా పరిషత్ విజయవాడ రూరల్ మండల సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చెన్ను ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి అద్దంకి రమ్య గురువారం సాధారణ బదిలీపై గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నుండి విజయవాడ రూరల్ మండలం పరిషత్ అభివద్ధి అధికారిగా వచ్చారు. శుక్రవారం సర్వసభ్య సమావేశం వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు పాల్గొని ప్రసంగించారు. సర్వసభ్య సమావేశంలో మండల తహశీల్దార్ జాహ్నవి మాట్లాడుతూ రెవెన్యూ సంబంధించిన సమస్యలుంటే తెలియజేయాలని వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. నున్న ఎలిమెంటరీ స్కూల్లో సదుపాయాలు సరిగ్గా లేవని సర్పంచ్ అధికారులు దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తామని తెలిపారు. జడ్పిటిసి సభ్యులు కాకర్లమూడి సువర్ణ రాజు మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వేమూరి సురేష్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అల్తాఫ్, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

త్వరలో 150 అడుగుల జాతీయ జెండా ప్రారంభం

ప్రజాశకి - జగ్గయ్యపేట: పట్టణంలోని 31వ వార్డులో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 150 అడుగుల జాతీయ జెండా పనులను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ అతి త్వరలో మన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా, మన నాయకులు సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జగ్గయ్యపేటలో చరిత్రలో నిలిచిపోయేలా జాతీయ జెండా ప్రారంభోత్సవ వేడుకను జరుపబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు, కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు, ఇంద్రకీలాద్రి అమ్మవారి దేవస్థానం బోర్డు మెంబర్ నంబూరు రవి, వైసిపి నాయకులు, మున్సిపల్ డిఇ కోటేశ్వరరావు, ఎఇ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.97 లక్షలతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ సుందరీకరణలో భాగంగా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో 97 లక్షలతో నూతన ల్యాబ్, సిమెంట్ రోడ్డు, గేటు, క్యాంటీన్ ఆధునీకరణ, కోహేన్స్ వారి నిధులతో మార్చురీ, వార్డు మరమ్మతులు, డయాలసిస్ మిషన్ తదితర ప్రారంభ కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను, కొహెన్స్ లిమిటెడ్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్‌ను 30 పడకలు నుండి 50 పడకలు పెంచామని, రూ.30 లక్షలతో అంతర్గత సిసి రోడ్డు నిర్మాణం, మార్చురీ, డైనింగ్ హాల్, ఇన్, ఔట్ గేట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ హాస్పిటల్ అభివద్ధి కమిటీ చైర్మన్ కటారి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిములతో పోతినమహేష్, తదితరులు

ముస్లిముల సమస్యలపై పోరాడాం : పోతిన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ముస్లిం సమస్యలపై పశ్చిమ నియోజకవర్గంలో నిరంతరం అనేక పోరాటాలు చేశామని జనసేన పశ్చిమ ఇన్‌ఛార్జి పోతిన వెంకట మహేష్ చెప్పారు. జుమ్మా మసీద్, ముసాఫిర్ ఖానా ,అస్లాం మతి కేసు, హజ్ హౌస్ తరలింపు, గాలి షాహిబ్ దర్గా భూములు కబ్జాపై నిరంతరం పోరాటం చేసిన ఏకైక పార్టీ ఏకైక వ్యక్తి జనసేన పార్టీ, పోతిన వెంకట మహేష్ మాత్రమేనని ఆయన తెలిపారు. శుక్రవారం పోతిన వెంకట మహేష్ ట్రాక్టర్స్ స్పేర్స్ అసోసియేషన్ దగ్గర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా పేద సామాన్య ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందచేస్తున్నామన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని మదర్సా అభివద్ధి కోసం ఐదు లక్షల రూపాయల విరాళం అందచేసిన పవన్ కళ్యాణ్ ముస్లింల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నారన్నారు. ట్రాక్టర్స్ స్పేర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చాంద్ తమకు మద్దతు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పొట్లూరి శ్రీనివాసరావు, గంగాధర్, గోపాల్, శనివారపు శివ, ఏలూరు సాయి శరత్, బొట్ట సాయి,ట్రాక్టర్స్ స్పేర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అజంట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌కు విశేష స్పందన

- అమెరికా, యుకె వర్సిటీల ప్రతినిధులతో అవగాహన

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : అజంట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో నిర్వహించిన ఎడ్యుకేషన్ ఫెయిర్‌కు విశేష స్పందన లభించిందని అజంట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ క్లయింట్ రిలేషన్స్ అండ్స్ ట్రైనింగ్ ఉపాధ్యక్షులు మన్‌మీట్ బింద్రా అన్నారు. ఎం.జి.రోడ్డు పాతూరి టవర్స్‌లో గల అజంట్ విజయవాడ క్యాంపస్‌లో ఎడ్యుకేషన్ ఫెయిర్, విదేశీ విద్యపై అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విదేశాలలో విద్యను అభ్యసించాలనుకునే వారికి కోర్సుల వివరాలు, స్కాలర్‌షిప్‌లను తదితర వాటిని స్వయంగా అమెరికా, యుకె, ఆస్ట్రేలియా వర్శిటీల ప్రతినిధుల సమక్షంలో విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. అజంట్ విజయవాడ శాఖ మేనేజర్ ప్రశాంత్ మాట్లాడుతూ విదేశాలలో విద్యను అభ్యసించాలనుకునే వారు వివిధ విశ్వవిద్యాలయాల గురించి సమాచారం సేకరిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం విద్యా సంవత్సరం ముగియనున్న తరుణంలో ఇప్పటి నుండే ఉన్నత విద్య కోసం విదేశీ విశ్వవిద్యాలయాల పట్ల ఆసక్తి

చూపుతున్నారని అన్నారు. అయితే అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, యుకెలలో ఉన్నత విద్యను చదవాలనుకునే వారికి అవగాహన కల్పించడం కోసం ఆయా దేశాలకు చెందిన ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు సమక్షంలో విద్యార్థులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. ముఖ్యంగా విదేశీ వర్శిటీలో చదవాలనుకునే విద్యార్థులు ఎటువంటి ఇబ్బందుల లేకుండా అక్కడి హాస్టల్స్, కోర్సులు, స్కాలర్‌షిప్ వివరాలనుతెలియచేసినట్లు తెలిపారు. సుమారు 300మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

కేశినేని నానితోనే విజయవాడ అభివృద్ధి : ఆకుల

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ నగరాన్ని పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) ఎంతో అభివృద్ధి చేశారని వైసిపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ అభినందనలు తెలిపారు. శుక్రవారం విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని నానిని బందరు రోడ్డులో ఉన్న ఆయన కార్యాలయంలో ఆకుల శ్రీనివాస్ షుమారు 50 మంది సీనియర్ నాయకులతో కలిసి బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ నగరంలో మంచి ప్రణాళికతో భవిష్యత్ తరాలు ఇబ్బందులు పడకుండా ప్రధాన కూడలి బెంజ్ సర్కిల్ వద్ద రెండు ఫ్లై ఓవర్లు, వన్‌టౌన్‌లో అతిపెద్ద కనకదుర్గ ఫ్లై ఓవర్ నిర్మించడం గొప్ప విషయమన్నారు. నగరంలో ట్రాఫిక్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా పెద కాకాని నుండి అవుటపల్లి వరకు నాలుగు రోడ్ల లైన్ గల బైపాస్ రోడ్డు నిర్మాణం, టాటా ట్రస్టు ద్వారా ఎన్టీయార్ జిల్లా వ్యాపితంగా పేద మధ్య తరగతి ప్రజలకు

కేశినేని శ్రీనివాస్ (నాని)కి పుష్పగుచ్ఛంతో అభినందిస్తున్న ఆకుల శ్రీనివాసకుమార్ తదితరులు

ఉచితంగా అరోగ్య సేవలు అందించడం, మారుమూల ప్రాంతాల్లో నివసించే వారికి ట్రాక్టర్ల ద్వారా మంచి నీటి సౌకర్యం నాని కల్పించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాయకులు పొదిలి చంటిబాబు, అల్లం పూర్ణచంద్రరావు, యరజర్ల మురళి, ఆర్టీసి సుబ్బా రెడ్డి, వైసిపి సీనియర్ నాయకుడు సూరసాని రామిరెడ్డి, లేళ్ల లాజర్, ఎం వెంగళ రెడ్డి, కునిసెట్టి వెంకటేశ్వరరావు కలిశారు.

టిడిపి నేతలు చిన్ని, సౌమ్య పర్యటన

ప్రజాశక్తి - వీరులపాడు : టిడిపి నాయకులు కేశినేని శివనాథ్ చిన్ని, నంది గామ నియోజక వర్గ టిడిపి ఇన్‌ఛార్జి తంగిరాల సౌమ్య శుక్రవారం మండలంలో

పర్యటించారు. జుజ్జూరు గ్రామంలో మండల పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పలుగ్రామాల్లో ప్రజల ఇబ్బందులు, రైతులకు పంటల ధరలు వంటి విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ అసమర్థ నిర్ణయాలతో భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఉద్యోగులు కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు అనేక ఇబ్బందులు గురయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి గ్రామంలో ప్రజానాయకుడు గురజాల అజయ్ కుమార్ షష్టిపూర్తి కార్యక్రమం పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి మండలంలోని దోచుపాలెంలో రూ.3 కోట్లతో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, అంగన్ వాడీ కేంద్రం, రూ. కోటితో దేచుపాలెం గంద్రాయి రోడ్డు తదితర అభివద్ధి ప్రారంభ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో పల్లెలు వెలిగిపోతున్నాయని అన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయం ఉండటం వల్ల పరిపాలన ప్రజలకు చేరువవుతుందని తెలిపారు.

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు : ఎస్ఐ రామకృష్ణ

ప్రజాశక్తి - విస్సన్నపేట : ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రోజే విస్సన్నపేటలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు విస్సన్నపేట ఎస్ఐ రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చేపట్టనున్నట్లు శుక్రవారం ఆయన వెల్లడించారు. శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.

పరిశీలిస్తున్న ఎస్ఐ రామకృష్ణ, పోలీసులు

తారురోడ్డుకు ఉదయభాను ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని పోలంపల్లి నుంచి తెలంగాణ రాష్ట్రం చిన్నమండవ వరకు సుమారు 1.5 కిలోమీటర్ల మేర పూర్తయిన తారు రోడ్డు నిర్మాణాన్ని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ కోటి రూపాయల వ్యయంతో జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు ముగింపు వరకు రోడ్డును వేసినట్లు చెప్పారు. ఇదివరకు రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడం వల్ల ముఖ్యంగా ఆంధ్ర, తెలంగాణ రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు, పొలానికి మందు కట్టలు తెచ్చుకోవాలన్నా ఇబ్బందులు పడే వారని అన్నారు.

విస్సన్నపేట ఎస్ఐగా జి.రామకృష్ణ

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీక రించిన జి.రామ కృష్ణ, ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలు వాతో సత్కరిం చిన టీడీపి నాయ కులు రాయల సుబ్బా

రావు, రాయల సురేష్, తరిలికొండ రాంబాబు, ఆలూరి కోటేశ్వరరావు, జనసేనా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యం కోసం ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 47వ డివిజన్ టేనర్‌పేట ఐజాక్ వీధిలో నివసిస్తున్న కట్టారి నాగరాజు ఆరోగ్య ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సాయాన్ని టిడిపి నాయకులు బుద్ధా వెంకన్న, నాగుల్‌మీరా అందజేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి 47వ డివిజన్ అధ్యక్షులు నాగోతిరామారావు, మల్లెపు రాజు, 46వ డివిజన్ గుర్రంకొండ, పోతినేటి లోకేష్, ప్రభు, 48వ డివిజన్ నాయకులు పేరాబత్తుల రమణ, జోగేష్, లంక శ్రీనివాసరావు, 47వ డివిజన్ మురుగుపూడి కోటేశ్వరరావు, లకోజు, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు భరోసా 'వైఎస్సార్ ఆసరా'

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టింది. అందులో వైఎస్సార్ ఆసరా ఒకటి అని ఈ పథకం మహిళలకు వరం అని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని నేషనల్ హైవే సమీపంలో ఉన్న పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో జగ్గయ్యపేట మండల వ్యాప్తంగా ఉన్న 16 వేల మంది డ్వాక్రా అక్క, చెల్లెమ్మలకు ఆసరా పథకం కింద రూ 14 కోట్ల నమూనా చెక్కును రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను సతీమణి శ్రీసామినేని విమలభాను అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఇప్పటికే వైయస్సార్ ఆసరా ద్వారా 25 వేల కోట్ల పైగా రుణాలను జగన్మోహన్ రెడ్డి చెల్లించారన్నారు.

ఉచిత భోజనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని ధర్మవరప్పాడు తండా గ్రామానికి చెందిన బాణావతు మంగ్య నాయక్, జగ్గయ్యపేట పట్టణం 15వ వార్డుకు చెందిన షేక్ మొహిద్దిన్ భార్య మృతిచెందారు. వారి కుటుంబానికి 200 మందికి రాజన్న ఉచిత భోజనం క్యాంటీన్‌లో భోజనం సిద్ధం చేసి అందజేశారు.

ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించండి

ప్రజాశక్తి - గంపలగూడెం: ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా అందిస్తున్న నాణ్యమైన వైద్య సేవలను ప్రజలంతా ఉపయోగించుకోవాలని గంపలగూడెం ఎంపిడిఒ పివిఎస్ నాగేశ్వరరావు కోరారు. జగనన్న ఆరోగ్య సురక్షల భాగంగా, శుక్రవారం పెద్ద కొమెరలో స్థానిక సర్పంచ్ వేముల కస్తూరి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ, ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి ఉన్నత వైద్యులను ఇంటి వద్దకే పంపి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. క్యాంప్ ఇంచార్జ్ జి శ్రీనివాస్ రెడ్డి, వైద్యాధికారి భార్గవి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు : జెసి

పరీక్షల ఏర్పాట్లుపై అధికారులతో మాట్లాడుతున్న జెసి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని జె సి చాంబర్ లో వివిధ శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు. ఫిబ్రవరి 22 వ తేదీన (గురువారం) సమగ్ర శిక్ష ఒకేషనల్ ట్రేడ్ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనుందన్నారు. ఈనెల 5 నుంచి 20 వరకూ ఎంపిక చేసిన కేంద్రాల్లో ఒకేషనల్ కోర్సులకు సంబంధించి పరీక్షలు జరుగుతాయన్నారు. అలాగే ప్రాక్టికల్స్, ఈ నెల 11 నుంచి 20 వరకూ జనరల్ విద్యార్థులకు 77 పరీక్షా కేంద్రాల్లో ప్రాక్టికల్స్ ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. జిల్లావ్యాప్తంగా 59 కేంద్రాల్లో ఇంటర్ థియరీ పరీక్షలు మార్చి 1 వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయన్నారు. పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఏఎన్ఎం విధిగా ఉండేవిధంగా ఏర్పాటుచేసి తక్షణ మందులు,మెడికల్ కిట్ తో అప్రమత్తంగా ఉండి ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్య శిబిరం నిర్వహించాలన్నారు. వేసవి దష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఒకొక్క పరీక్షా కేంద్రంకు చీఫ్ సూపరెండెంట్ కేటాయించినట్లు, ప్రతి సెంటర్లో సి సి కెమారాల నిఘా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారిణి పెద్ది రోజా, జిల్లా రవాణా అధికారిణి ఆకురాతి వాణిశ్రీ, డీవైఈవో సుబ్బారావు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పాత పెన్షన్ పునరుద్ధరణ చేయా లని కోరుతూ యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో రాజ మండ్రిలో జరిగిన పాత పెన్షన్ పునరుద్ధరణ సభలో చేసిన నిర్ణయం మేరకు పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఒక అంశంగా చేర్చిన రాజకీయ పార్టీకి మాత్రమే తమ ఓటు వేస్తామని నిర్ణయించామని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్ బాబు అన్నారు. అదేవిధంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కూడా రెగ్యులర్ చేయాలని నిర్ణయించిన రాజకీయ పార్టీకే రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలని ఆ సభలో నిర్ణయించడం జరిగిందన్నారు. దీనిని ఉద్యోగులకు ఉద్యోగులు ఉపాధ్యాయుల్లో విస్తత ప్రచారం చేసే నిమిత్తం శుక్రవారం స్థానిక యు టి ఎఫ్ కార్యాలయంలో ఓట్ ఫర్ ఓపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమాన్ని కాదని వారి పెన్షన్ హక్కును కాలరాయటం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీ సిహెచ్ రాజా శ్రీధర్, మచిలీపట్నం నగర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ గోవి నాగేంద్ర రావు, మచిలీపట్నం మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకటేశ్వరావు, గూడూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి కె.వి ప్రసాద్ పాల్గొన్నారు

ముడా విసిగా వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకారం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం పట్టణాభివృద్ధి సంస్థ (ముడా) వైస్ చైర్మన్‌గా ఎం వెంకటేశ్వర్లు శుక్రవారం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఏలూరు జిల్లా రెవెన్యూ అధికారి గా పని చేస్తున్న వెంకటేశ్వర్లు ఇటీవల జరిగిన బదిలీల్లో ముడా విసిగా బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అలాగే ఇప్పటి వరకు మూడ విసిగా పని చేసిన రాజ్యలక్ష్మి గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ సహాయ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. వెంకటేశ్వర్లు గతంలో కష్ణా జిల్లా రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహించారు. తొలుత జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఆయన చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం కే కొత్తపాలెం గ్రామంలోని హరిజనవాడ కరకట్ట పక్కన నూతనంగా నిర్మించనున్న బస్సు షెల్టర్ కు సర్పంచ్ కొక్కిలిగడ్డ మాధవి, ఎంపీపీ రావి దుర్గా వాణి, జడ్పిటిసి సభ్యులు మేడబలిమి మల్లికార్జునరావు, మండల కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, సిడిసి మాజీ చైర్మన్ రావి నాగేశ్వరరావు రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు మత్తి శ్రీనివాసరావు సాంప్రదాయంగా భూమి పూజ చేసి, నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యసభ సభ్యులు కనకమెడల రవీంద్ర కుమార్ నిధుల నుండి 5 లక్షలతో ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు షెల్టర్ ను నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. తదుపరి జీఎస్పీ రోడ్లను ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. మోపిదేవి మండల పరిషత్ నిధులు ఐదు లక్షలతో కే కొత్తపాలెం హరిజనవాడలో ఐదు రోడ్లను ఎంపీపీ రావి దుర్గా వాణి చొరవతో మంజూరు చేశారు. నిర్మాణం పూర్తయిన రోడ్లను శుక్రవారం సర్పంచ్ కొక్కిలిగడ్డ మాధవి, ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పిటిసి సభ్యులు మేడబలిమి మల్లికార్జునరావు, మండల కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు సిడిసి మాజీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు మత్తి శ్రీనివాసరావు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం మహిళా పోలీస్ స్రవంతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గీతా జ్యోతి, కొక్కిలిగడ్డ ఏసేబు, బుర్రి చెంచు, బుర్రి నాగేంద్రం పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

హోమియో వైద్యులు డాక్టర్ పద్మనాభం మృతి

ప్రజాశక్తి - గుడివాడ : హోమియో వైద్య రంగ పితామహుడు, అంతర్జాతీయ హోమియో వైద్యులు, డాక్టర్ పద్మనాభం(85) మృతి చెందారు. 64 ఏళ్లపాటు హోమియో వైద్య రంగంలో పద్మనాభం నిర్విరామంగా సేవలు అందించారు. భారత దేశంలోనే పద్మనాభంకు ప్రత్యేక స్థానం ఉంది. హోమియో వైద్య రంగం అభివద్ధికి అనేక సూచనలు చేసిన పద్మనాభంను భారత ప్రభుత్వం పలు విశిష్ట అవార్డులతో సత్కరించింది. భారత మాజీ రాష్ట్రపతి వి.వి.గిరి హయాంలో ఏర్పాటుచేసిన వైద్యుల ప్యానెల్‌లో హోమియో రంగం నుండి పద్మనాభం అడ్వైజర్‌గా సేవలు అందించారు.

'సాయి గీతాంజలి' విద్యార్థులకు బంగారు పతకాలు

పథకాలు సాధించిన క్రీడాకారులతో ఎమ్మెల్యే వంశీ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు కరాటే కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ లాంటి సాహసక్రీడల్లో రాణిచడం అభినందనీయమని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ అన్నారు. హైదరాబాదులో జరిగిన సెకండ్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్ కరాటే కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ లో హనుమాన్ జంక్షన్ సాయి గీతాంజలి స్కూలుకు చెందిన విద్యార్థులు నాలుగు బంగారు పతకాలు సాధించారు.అత్యుత్తమ ప్రతిభ కనబరచి పోటీల్లో బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులు రఘువంశి, ప్రభోదయ్, సాల్మన్, కిరణ్ అఖిల్, శివ ప్రదీప్‌లను ఎమ్మెల్యే వంశీ శుక్రవారం అభినందించారు. విద్యార్థులను కరాటే కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ లో చక్కగా తీర్చిదిద్దిన టైగర్ క్లబ్ అధినేత వి. అంజిబాబును సాయి గీతాంజలి అధినేత ప్రసాద్, రామన్నగూడెం మాజీ సర్పంచి రమేష్,మండల అధ్యక్షుడు నక్క గాంధీ, కన్వీనర్ అవిర్నేని శేషగిరిరావు, ఎంపీపీ ఎర్రగొర్ల నగేష్,కష్ణాజిల్లా వైసీపీ యువజన విభాగం ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి రామాంజనేయులు, దయాల విజయ నాయుడు కోమరవల్లి కిరణ్ మూర్తి తదితరులు అభినందించారు.

తోట కరుణ దంపతులను అభినందిస్తున్న వంశీ

ఎఎంసి చైర్మన్ దంపతులకు సత్కారం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట కరుణ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ను కలిసారు. కరుణ భర్త, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య కూడా ఉన్నారు. ఏఎంసీ చైర్మన్ పదవి వచ్చేందుకు సహకరించిన వంశీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు. మీ సహకారంతో రైతాంగ సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని ఆమె ఎమ్మెల్యే కి తెలిపారు. తోట కరుణ దంపతులకు వంశీ శాలువా కప్పి సత్కరించారు. పార్టీ అభివద్ధి కోసం పనిచేయాలని సూచించారు. తోట విజయ్ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో జగనన్న ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ కార్యక్ర మాన్ని శుక్రవారం గుడ్లవల్లేరు గ్రామపంచాయతీలో ప్రారంభించారు. కాలనీ లో ఇచ్చిన 890 ప్లాట్ నెంబర్ నడా ఆశాజ్యోతి మొదటి రిజిస్ట్రేషన్ చేసి లబ్ధిదారునికి అందించినట్లు కార్యదర్శి, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ గుడ్లవల్లేరు1 ఏజెఎల్.నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ గంగాధరరావు డిజిటల్ అసిస్టెంట్ సుస్మిత పాల్గొన్నారు.

మినరల్ వాటర్ పథకం పరిశీలన

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : గోట్టపు బావుల నుండి నీరు వినియోగించటం వల్ల వచ్చే వ్యాధుల నుంచి దూరంగా ఉండాలని నాంది సంస్థ అసిస్టెంట్ మేనేజర్ సి.హెచ్. వెంకట శ్రీనివాస్ గ్రామస్తులకు సూచించారు. బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో ఎన్ఆర్ఐ తుమ్మల రాంబాబు కుటుంబ సభ్యుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన "ఆళ్ళ లక్ష్మీ సంపూర్ణ విలాసం" మినరల్ వాటర్ ప్లాంట్ పనితీరును తన స్వగ్రామమైన రంగన్న గూడెం పర్యటనలో భాగంగా శుక్రవారం రంగన్నగూడెం రూరల్ డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి ఆళ్ళ వెంకట గోపాలకష్ణారావు, వెంకట శ్రీనివాస్, టెరిటోరియల్ ఆఫీసర్ కొలుసు బలరాం,గ్రామ పెద్ద కసుకుర్తి అర్జునరావుతో కలిసి మినరల్ వాటర్ ప్లాంట్ పనితీరును పరిశీలించి తాగునీరు నాణ్యత పట్ల సంతప్తి వ్యక్తం చేశారు.

అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-పెదపారుపూడి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిర్మాణానికి పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా శుక్రవారం భూమిపూజ చేశారు. మండల కేంద్రమైన పెదపారుపూడి చెరువు గట్టు వద్ద బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ చేసిన అనంతరం మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరూ వాడని కొనియాడారు సర్పంచ్ చప్పిడి సమీరా, కిషోర్, నాగన్నబోయిన గాంధీ , పీకారత్నరాజు, దూళ్ళె జమీ బాబు, పాలడుగు గణేష్ పాల్గొన్నారు.

ఎండిఒ, తహశీల్దార్ల బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : బాపులపాడు మండలం ఎండిఓగా కె రత్నకుమారి శుక్రవారం సాయంత్రం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన జోగేస్వరరావు తూర్పు గోదావరి జిల్లా కు బదిలీ కాగా ఆ జిల్లాలో పనిచేస్తున్న రత్నకుమారిని బాపులపాడు కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా రత్నకుమారి ని బాపులపాడు మండల పంచాయతీ సెక్రెటరీ లు , కార్యాలయ ఉద్యోగులు , శివ ప్రసాద్ , ప్రదీప్, కోమరవల్లి కిరణ్ మూర్తి తదితరులు పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.బాపులపాడు తాసిల్దార్ గా అంకం శ్రీనివాస్ హనుమాన్ దేవాలయం లో పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు.

6 నుంచి భారత్ రంగస్థల మహోత్సవ్

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 6 నుంచి 11వ తేదీ వరకు విజయవాడలో 23వ భారత్ రంగస్థల మహోత్సవ్ జరుగుతుందని కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. దీనిలో భాగంగా ఇంటర్నేషనల్ థియేటర్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా-2024 పేరుతో ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుండి నాటకాల ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. దీనిలో భాగంగా శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు, జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి తదితరులతో కలిసి భారత్ రంగస్థల మహోత్సవ్ పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (ఎన్‌ఎస్‌డీ) దేశ విదేశాల నుంచి 100 నాటకాలను ఎంపికచేసి దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో ఈనెల 1 నుంచి 21 వరకు ప్రదర్శనలు ఏర్పాటు చేసిందన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నాటక ప్రదర్శనలు ఉంటాయని వివరించారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఆర్.మల్లికార్జునరావు మాట్లాడుతూ ఈనెల 6న 'మై రి మె కా సె కహు', 7న గదాయుద్ధ, 8న ఎండ్ గేమ్, 9న ఖోనా, 10న కహాన్ కబీర్, 11న అయోధ్య కాండ నాటకాల ప్రదర్శన ఉంటాయని తెలిపారు.

పైప్‌లైన్ లీకేజీలతో ప్రజలకు ఇక్కట్లు

ముత్యాలంపాడులో తరచూ సమస్యలు

ప్రజాశక్తి - విజయవాడ : ముత్యాలంపాడులో పైపులైన్ల లీకేజీ కొనసాగుతోంది. తరచూ ఆ ప్రాంతంలో పైపులైన్ లీకేజి జరుగుతోంది. ఈ నేపథ్యంలో 31వ డివిజన్ ముత్యాలంపాడులో రెండుచోట్ల పైపులైన్ లీకేజి అయ్యి నీరు వృథాగా పోతోంది. అంబేద్కర్ కాలనీ రెండో లైన్ కాల్వవైపున శ్మశానం సమీపంలోని షాపు వద్ద యు.వి నరసరాజు రోడ్డులో గత ఎనిమిది రోజులుగా మంచినీటి పైప్‌లైన్ లీకవుతోంది. అలాగే టీచర్స్ కాలనీ ఫస్ట్ లైన్ శ్రీను టైలర్స్ షాప్ వద్ద కూడా గత పది రోజులుగా మెయిన్ వాటర్ లైన్ లీకవుతోంది. దీంతో మంచినీటి వృథాగా పోవడమే కాకుండా రోడ్లపైకి నీరు చేరి ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారు.

ఆర్‌యుబిని త్వరగా పూర్తి చేయండి : కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం మధురానగర్‌లో నిర్మిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. దీని నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య, ఇఇలు నారాయణమూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి బీరువా బహూకరణ

ప్రజాశక్తి - విజయవాడ : గవర్నర్‌పేటలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయానికి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, కీర్తిశేషులు కొడాలి జగన్ మోహన్‌రావు జ్ఞాపకార్థం ఆయన కుమార్తె కోగంటి పద్మావతి బీరువాను బహూకరించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పరమల్లి జమలపూర్ణమ్మ, కార్యదర్శి ఎం.వి.డి.టి నగేష్ పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన మాజీ డిప్యూటీ మేయర్ గోగుల



ప్రజాశక్తి - విజయవాడ : తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో టిడిపి నేత, విజయవాడ మాజీ డిప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణ వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు కౌతరపు నాగమణి, భర్త. నరసింహారావు, విజయవాడ, సింగ్‌నగర్ కాపురస్తులైన నా క్లయింటు అయినటువంటి నాగమణి గారు ది.20-01-2024వ తేదీన తాడేపల్లిలోని ఆమె అమ్మగారి ఇంటి వద్ద నుండి సింగ్‌నగర్‌లోని తన స్వగృహానికి బండి మీద వచ్చుచున్నపుడు సింగ్‌నగర్ పరిసర ప్రాంతాలలో తన బ్యాగ్ పోయినది. అందులో ఉంచిన తన ఆస్తి దస్తావేజులు కూడా పోయినది. **దస్తావేజుల వివరములు: 1.** దస్తావేజు నెం.3571/2018 పెద్దపులిపాక గ్రామ రీసర్వే నెం.236/2రు దాఖలా ప్లాటు నెం.52రు చ.గ.115.55లు ఖాళీ నివేశన స్థలం దస్తావేజు నెం.1684/2012, నెం.5714/2011 గల ఒరిజనల్ (లింకు) దస్తావేజులు. **2.** దస్తావేజు నెం.1196/2013 పాయకాపురంలోని ఆస్తి ఆర్.ఎస్.నెం.45/1ఎ, 44/5, 46/1ఎ1 మరియు 44/4ర్లులో ఎల్.పి. నెం.69/82రు గల ప్లాటు నెం.3రు దాఖలా చ.గ.150.0లు గల ఒరిజనల్ గల నెం. 57/2013. **3.** దస్తావేజు నెం.3279/2021 తాడేపల్లిలో గల ఆర్.సి.సి. డాబా యిల్లు స్థలము చ.గ.1551/2 లేక 130.01ర్లు ఒరిజనల్ (లింకు) దస్తావేజు నెం.799/2010. కావున నా క్లయింటు నాగమణి గారికి సంబంధించిన బ్యాగ్ కానీ, అందులో వున్న దస్తావేజులు కానీ సింగ్‌నగర్ పరిసర ప్రాంతాలలో ఎవరికైనా దొరికిన యెడల దయచేసి ఈ కాంట్రాక్ట్ నెం.7801042614ను సంప్రదించగలరు.

మనికొండ శ్రీలత, అడ్వకేట్
డోర్ నెం.41-1/4-3, ద్వారకా నగర్,
కృష్ణలంక, విజయవాడ. సెల్: 7801042614

మహారాజశ్రీ తిరువూరు అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 164/2023

బిట్వీన్ :
మెస్సర్స్ కరూర్ వైశ్యాబ్యాంక్, నడిం తిరువూరు, రిప్రజెంటెట్ బై బ్రాంచి మేనేజర్ ...వాది
మరియు
వింజమూరి అయ్యప్ప ... ప్రతివాది

టు :
ప్రతివాది : వింజమూరి అయ్యప్ప, తండ్రి : నాగభూషణం, హిందువు, వయస్సు 33 సం॥లు, వ్యాపారం, ఇంటి నెం. 15-348, మాలపల్లి, చర్చివద్ద, రాజుపేట, తిరువూరు, తిరువూరు మండలం, ఎన్‌టిఆర్ జిల్లా, ప్రిన్సిపల్ జెసిజెసి తిరువూరు. సెల్ : 9492939834

ఈ దావాలో ప్రతివాదికి సమను అమలు జరుగు నిమిత్తం ఎన్నిమార్లు బేటా చెల్లించిననూ ప్రతివాదికి సమను అమలు జరిగియుండలేదు. కావున శ్రీ కోర్టువారు ప్రతివాదికి దావా సమను పత్రికాముఖంగా ప్రచురణ పరిపించుట ద్వారా అమలు జరుపుటకు ఉత్తర్వులు దయచేయించియున్నారు. కావున ప్రతివాది ది. 29-2-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు తాను స్వయంగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై కోర్టు వారికి తన సంజాయిషీని తెలుపుకొన వలసియున్నది. వాయిదారోజున ప్రతివాది కోర్టుకు రాని యెడల శ్రీ కోర్టువారు ప్రతివాదిని ఎక్స్‌పార్టీ చేసి తన పరోక్షమందు దావాను తీర్మానించెదరని శ్రీ కోర్టువారి సంజాయిషీ పొంది పత్రికా ముఖంగా ప్రచురణ చేయించడమైనది.

(కోర్టువారి అనుమతితో)

వాయిదా : ది.29-2-2024

తిరువూరు
తేది:1-2-2024

శ్రీ నాగుబండి రామకృష్ణ,
అడ్వకేట్, తిరువూరు.
సెల్ : 9885636625

పబ్లిక్ నోటీసు

నా క్లయింటున్నూ విజయవాడ, లబ్బీపేట, ఎల్.వి.రామయ్యవీధి, డోర్ నెం. 40-26-24 కాపురస్తులు తమ్మిన శివరామకృష్ణ తండ్రి: అచ్యుతరావు గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా ....

నా క్లయింటు వాది తాలూకు స్థిరాస్తి లింకు ఒరిజినల్ క్రయ దస్తావేజుల నెం. 2428/1991, 2429/1991 మరియు ఆ దస్తావేజులకు సవరణ దస్తావేజు నెం. 6686/1991 మరియు 6687/1991 ర్లుగా విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టర్ కాబడిన దస్తావేజులు వారి కారులో వుంచినారు. ది.05-01-2024న మధ్యాహ్నం 2-30 గం.లకు చూడగా కనపడలేదు. నా క్లయింటుగారు సదరు దస్తావేజుల నిమిత్తం వెదికించగా కనపడలేదు. కావున పై తెలిపిన నెంబర్లు గల దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌నకు గాని, నా క్లయింటుగారి అడ్రస్‌నకు గాని అందజేయగలరని కోరడమైనది.

విజయవాడ.
ది.02-02-2024

ఇట్లు
కోట రామకృష్ణ, బి.కాం., ఎం.ఎల్.,
అడ్వకేట్,
ఫస్ట్‌ఫ్లోర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రక్కన,
గాంధీనగర్, విజయవాడ- 520 003.
సెల్ : 9440331239

IN THE COURT OF THE HON□BLE III ADDL. JUNIOR CIVIL JUDGE : VIJAYAWADA
O.S. 857/2013

Between :
Md. Chunnumiya .... Plaintiff
And
Smt Sk. Jareena (Died) & 6 others .... Defendants

To,
D2 : Sk.Badi, Father Name not known D/o late Sk. Jareena
D3 : Sk. Asha, Father Name not known D/o late Sk. Jareena
D4 : Sk. chamma Father Name not known D/o late Sk. Jareena
D5 : Sk. Ragini D/o Nawab
D6 : Sk. Jhansi D/o Nawab
D7 : Sk. Murali Krishna S/o Nawab
(D2 to D7 are residing at Sikhamani Centre, Nehrunagar, Labbipet, Vijayawada)

పై నెంబరు దావాలో మీకు అనేకసార్లు శ్రీ కోర్టువారు వాది యొక్క సాక్ష్యం (నోటీసు) పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేస్తూ ఉండటంతో శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా, పై నెంబరు దావా ది. 9-2-2024వ తేదీన వాయిదా వుండిఉన్నది. కావున మీరు అనగా D2 to D7 వారు ది. 9-2-2024వ తేదీన మీరు స్వయంగా గాని లేదా మీ న్యాయవాది గారి ద్వారా గానీ పై కోర్టునందు ఉదయం 10-30 గం.లకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 9-2-2024

కూరపాటి అనంతబాబు,
పోలిశెట్టి శాంతారామ్
అడ్వకేట్స్, విజయవాడ.
సెల్ : 98484 58237, 9866224410

ఋణం మంజూరు నిమిత్తం

ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం ఇందుగపల్లి గ్రామమునకు చెందిన రైతు వాసిరెడ్డి హనుమంతరావు తండ్రి వెంకయ్య లేటు అనువారు దస్తావేజు నంబర్ 1150/1984 చెందిన ఇందుగపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో ఆర్ఎస్ నెంబర్ 183-1లో నాలుగు ఎకరాల భూమిపై కన్నెవీడు పిఎసిఎస్ ద్వారా దీర్ఘకాలిక ఋణం రూపాయలు 8,78,000 ఇవ్వదలచినాము కావున ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరములు ఉన్న ఎడల పది రోజుల్లో ఈ క్రింది చిరునామాకు అభ్యంతరములు తెలుపగలరు.

ఇట్లు
కన్నెవీడు పిఎసిఎస్ సీఈవో,
కన్నె వీడు గ్రామం, వత్సవాయి మండలం,
ఎన్టీఆర్ జిల్లా. సెల్ నెంబర్9100133369.

IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S. No.27/2019

Between :
Bank of India, Gandhi Nagar Branch, Vijayawada-3 .... Plaintiff
And
Bhavanam Venkateswara Reddy, Prop : Mahee Graphics, Vijayawada. R/o 176, LIG-11, Payakapuram, Vijayawada-15 .... Defendants

పై నెంబరు దావాను వాది బ్యాంకు వారు దాఖలు చేసుకొన్న దావాలో ప్రతివాదికి ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనని కారణంగా ఈ పబ్లికేషన్‌ను ఆర్డర్ చేయుచూ ది. 9-2-2024వ తేదీన ఉదయం 10-30 స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

విజయవాడ
ది.02-02-2024

P.Sridevi,
Advocate for Plaintiff
Vijayawada.

మహారాజశ్రీ తిరువూరు అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 163/2023

బిట్వీన్ :
మెస్సర్స్ కరూర్ వైశ్యాబ్యాంక్, నడిం తిరువూరు, రిప్రజెంటెట్ బై బ్రాంచి మేనేజర్ ...వాది
మరియు
చిట్టిమాది కృష్ణారావు ... ప్రతివాది

టు :
ప్రతివాది : చిట్టిమాది కృష్ణారావు, తండ్రి : లక్ష్మీనారాయణ, హిందువు, వయస్సు 37 సం॥లు, వ్యాపారం, ఇంటి నెంబర్ 17-92/1, అశోక్‌నగర్, నడిం తిరువూరు, తిరువూరు మండలం, ఎన్‌టిఆర్ జిల్లా, ప్రిన్సిపల్ జెసిజెసి తిరువూరు. సెల్ : 8500260095

ఈ దావాలో ప్రతివాదికి సమను అమలు జరుగు నిమిత్తం ఎన్నిమార్లు బేటా చెల్లించిననూ ప్రతివాదికి సమను అమలు జరిగియుండలేదు. కావున శ్రీ కోర్టువారు ప్రతివాదికి దావా సమను పత్రికాముఖంగా ప్రచురణ పరిపించుట ద్వారా అమలు జరుపుటకు ఉత్తర్వులు దయచేయించియున్నారు. కావున ప్రతివాది ది. 21-2-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు తాను స్వయంగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై కోర్టు వారికి తన సంజాయిషీని తెలుపుకొన వలసియున్నది. వాయిదారోజున ప్రతివాది కోర్టుకు రాని యెడల శ్రీ కోర్టువారు ప్రతివాదిని ఎక్స్‌పార్టీ చేసి తన పరోక్షమందు దావాను తీర్మానించెదరని శ్రీ కోర్టువారి సంజాయిషీ పొంది పత్రికా ముఖంగా ప్రచురణ చేయించడమైనది.

(కోర్టువారి అనుమతితో)

వాయిదా : ది.21-2-2024

తిరువూరు
తేది:1-2-2024

శ్రీ నాగుబండి రామకృష్ణ,
అడ్వకేట్, తిరువూరు.
సెల్ : 9885636625

మొదటిపేజీ తరువాయి

ఎంఎల్‌ఎ వసంతకు అధిష్టానం ఝలక్

సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి జోక్యం చేసుకున్నా సర్దుమణగకపోవడంతో చివరికి ఆ పంచాయతీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వద్దకు చేరింది. ఇరువైపుల వారిని సముదాయించి గ్రూపు గొడవలను పక్కన పెట్టి నియోజకవర్గంలో పని చేసుకోవాలని వసంతకు సిఎం సూచించడంతో ఆయన సైలెంట్ అయ్యారు. ఆ తర్వాత నియోజకవర్గంలో కార్యకలాపాలను సాగించిన ఆయన ఇటీవల మళ్లీ మౌనంగా ఉండిపోయారు. అడపాదడపా పలు వ్యాఖ్యలు చేస్తూ వైసిపి శ్రేణులను అయోమయానికి గురిచేస్తున్నారు. దీంతో మైలవరం స్థానాన్ని మంత్రి జోగి రమేష్‌కు కేటాయిస్తారనే ప్రచారం సాగింది. అయితే జోగికి పెనమలూరు స్థానాన్ని కేటాయించడంతో ఈ ప్రస్తావన అంతటితో ముగిసింది. కానీ గత వారం రోజుల నుండి ఎంఎల్‌ఎ వసంత పార్టీ నేతలకు, కార్యకర్తలకు అందుబాటులో లేకుండా పోయారు. ఆయన హైదరాబాద్ వెళ్లిపోయినట్లు ప్రచారం జరిగింది. ఈనెల 3న ఏలూరులో జరిగే సిఎం జగన్మోహనరెడ్డి 'సిద్ధం' బహిరంగ సభకు తాను దూరంగా ఉంటున్నానని, కార్యకర్తలను కూడా ఆసభకు తరలించలేనని ప్రకటించినట్లు ప్రనచారం జరిగింది. దీంతో 'సిద్ధం' సభకు కార్యకర్తలను తరలించే బాధ్యతను వైసిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని నాని తీసుకున్నారు. తాజాగా శుక్రవారం తిరుపతిరావును ఇన్చార్జిగా ప్రకటించడంతో మైలవరం వైసిపి రాజకీయం రసవత్తరంగా మారింది. ఆయనకు ఎంఎల్‌ఎ వసంత సహకరిస్తారా లేక పార్టీ మారతారన్న అన్నది వేచిచూడాల్సి ఉంది. "నా రాజకీయ భవిష్యత్తు కాలమే నిర్ణయిస్తుంది" అన్న ఆయన మాటలకు అర్థాలు తెలియాల్సి ఉంది.

సోషల్ మీడియాలో పోస్టులు హల్‌చల్

వసంత పార్టీ మారతారన్న ప్రచారం జరగడంతో మైలవరం టికెట్ తనదంటే దనదంటూ కొందరు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు హల్‌చేశాయి. తమ సామాజిక వర్గానికి పోటీ చేసే అవకాశం ఇవ్వాలంటూ పోటీపడి మరీ పోస్టులు పెట్టారు. సామాజిక సమీకరణాలను సైతం ఉదహరిస్తూ తమ అభ్యర్థే అర్హులంటూ ఊదరగొట్టారు. మరోవైపు నెటిజన్లు... మైలవరం నియోజకవర్గంలో కొత్త రాజకీయ బిక్షగాళ్లు బయలుదేరారంటూ కామెంట్లు పెట్టారు.

సానుకూల ఆలోచనలు మానవ విలువలకు అద్దం

లాంటి ఎంతోమంది గొప్ప రచయితలు శతాబ్దాల కాలంగా సమాజాన్ని నాస్తికవాదం వైపు మొగ్గేలా ప్రభావితం చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పుస్తక అనువాద కర్త డాక్టర్ జి.సమరం, గోరా కుటుంబ సభ్యులు డాక్టర్ మారు, జి.రష్మి , జి.నియంత, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ కార్యదర్శి గోళ్ల నారాయణ రావు, ప్రముఖ నాస్తికులు నార్నే వెంకట సుబ్బయ్య, మోతుకూరి అరుణ్ కుమార్, స్వాతంత్ర సమర యోధులు మోతుకూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అవినీతికి అడ్డాగా గన్నవరం 'రెవెన్యూ'

దిగారు. మీరు ఇచ్చిన రూ.7 లక్షలకుతోడు మరో రూ.7 లక్షలు ఇస్తామని, అయితే తమకు డబ్బులు ఇవ్వలేదని కాగితం రాసి ఇవ్వాలని రైతులపై ఒత్తిడి చేశారు. స్పందనలో ఇచ్చిన ఫిర్యాదులో వాస్తవం లేదని రాసి ఇవ్వాలని వారిని బలవంతం చేస్తున్నారు. సూరంపల్లి గ్రామానికి చెందిన సహకార బ్యాంకు ప్రెసిడెంట్ ద్వారా రాయబారం నడిపినట్లు సమాచారం. రెవెన్యూ అధికారుల వేధింపులు అధికం కావటంతో తమకు జరిగిన అన్యాయంపై సిఎం కార్యాలయానికి కూడా బాధితులు ఫిర్యాదు చేశారు. అకారణంగా తమ భూమిని వేరే వారి పేరున మార్చివేశారని బాధిత రైతులు వాపోయారు. తమ వద్ద నగదు తీసుకోవటమే కాకుండా, మూడు రోజుల వ్యవధిలోనే పేర్లు మార్చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, బిళ్ళపాడు
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 01/2024 **ది. 1-2-2024**

కృష్ణాజిల్లా, గుడివాడ మండలం, బిళ్ళపాడు గ్రామ పంచాయతీకి 2024-25 సం॥నకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ దాఖలా కాంట్రాక్టు లేబరు పనులు చేయుటకు ది. 09-02-2024న మధ్యాహ్నం 12-00 గం.ల వరకు బిళ్ళపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి గారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. తదుపరి అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో మధ్యాహ్నం 01-00 గం.లకు సీల్డు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళల యందు తెలుసుకొనవలెను.

వ.నెం.	పనివివరము	కాలపరిమితి	డిపాజిటు
1.	మంచినీటి సరఫరా నిర్వహణకు ముగ్గురు వ్యక్తుల సేవలు	01-04-2024 నుండి 31-03-2025 వరకు	3000
2.	స్వీపర్ (పారిశుధ్య పనుల నిర్వహణకు)	01-04-2024 నుండి 31-03-2025 వరకు	1000
3.	వీధి దీపాల నిర్వహణ పనుల నిమిత్తం	01-04-2024 నుండి 31-03-2025 వరకు	1000

గమనిక :
1) ధరావత్తుగాని, హామీపత్రం గాని జతపరచవలెను. 2) నిధుల నిల్వలను బట్టి పేమెంటు చేయబడును. 3) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 4) టెండర్లు ఆమోదించుటకు, నిలుపుదల చేయుటకు పంచాయతీ కార్యదర్శి గారికి పూర్తి అధికారం కలదు.

సం/- శ్రీమతి బోలెం అనంతలక్ష్మి
ప్రత్యేక అధికారి
గ్రామపంచాయతీ, బిళ్ళపాడు

సం/- శ్రీ వి.హరికృష్ణా
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, బిళ్ళపాడు

సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్: ఏపీ మధ్యాహ్నభోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మచిలీపట్నం మండల విద్యాధికారి కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జయరావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు చేసిన పాదయాత్రలో ఇచ్చిన పదివేల రూపా యల హామీని నిలబెట్టుకోవాలన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం మురళి మాట్లాడుతూ మార్కెట్లో ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జి 20 రూపాయలకు పెంచాలని, ప్రతి నెల 5వ తారీఖున జీతాలు బిల్లులు చెల్లించాలని , గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షురాలు ఎం లక్ష్మి ఉపాధ్యక్షురాలు పద్మ సహాయ కార్యదర్శి నిర్మల రాజ్యలక్ష్మి. సరళ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల సిఐటియు కార్యదర్శి ఉప్పలపాటి అనూష అన్నారు. శుక్రవారం ఆమె మాట్లా డుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో కార్మికులకు జీతం పెంచుతానాని ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే ఈనెల 5వ తారీఖున మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో కార్మికులందరూ తప్పనిసరిగా పాల్గొని పిలుపునిచ్చారు. అనంతరం ఎంఈఒకు వినతిపత్రం అందించారు. బి రమణమ్మ(అధ్యక్షులు), జే విజయ (కార్యదర్శి), సమాధానం, మమత, ధనలక్ష్మి, రిషిత, జయమ్మ ,లత ,చంటి తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో...

పెదపారుపూడిలో...

కవుతరంలో 'బాబు ష్యూరిటీ'

పజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రజల సమస్యలను పరిష్కరించే ఉద్దేశం పాలకులకు లేదని గుడివాడ టీడీపీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము అన్నారు. మండలంలో 3వ రోజు బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని కవుతరం1వ వార్డు ,పసుబొట్లవానిపాలేంలో శుక్రవారం నిర్వహిం చారు. వెనిగండ్ల రాము, రావి వెంకటేశ్వరరావు, , బూరగడ్డ శ్రీకాంత్ ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటూ టిడిపి జనసేన మినీ మేనిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ శాయన పుష్పవతి, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, జనసేన పార్టీ అధ్యక్షుడు చిన్నారి పాల్గొన్నారు

స్టాండింగ్ కమిటీతో బడ్జెట్‌పై సమావేశం

ప్రజాశక్తి - విజయవాడ : విఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శుక్రవారం మేయర్ రాయన భాగ్యలక్ష్మి, 2024-25 సంవత్సరపు బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు, నగరాభివద్ధిని రెండు కళ్ళుగా పరిగణించి 2024-25 సంవత్సరపు బడ్జెట్‌ను ప్రతిపాది స్తున్నట్టు తెలిపారు. శాఖధి పతులందరూ తమ శాఖలో 2023-2024లో కేటాయించిన బడ్జెట్, అయిన ఖర్చులు, వచ్చిన ఆదాయాలు, 2024-2025 బడ్జెట్ అంచనాలను స్టాండింగ్ కమిటీ ముందు ఉంచగా, స్టాండింగ్ కమిటీ సభ్యులు, శాఖాధిపతులతో చర్చించి ప్రజా ప్రయోజనాల గురించి అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలు క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదించారు.

స్పందన కేంద్రానికి ఫ్యాన్లు వితరణ

ప్రజాశక్తి-గన్నవరం : స్పందన మానసిక వికాస కేంద్రంలో వికలాంగ బాలలకు చేస్తున్న సేవలు అత్యద్భుతమని బ్యాంక్ ఆఫ్ బరోడా జాయింట్ మేనేజర్ జె.దినేష్ అన్నారు. గన్నవరం మండలం దావాజిగూడెం లో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రానికి శుక్రవారం గన్నవరం శాఖ బ్యాంక్ ఆఫ్ బరోడా వారు నాలుగు ఫ్యాన్లు అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ సంకాబత్తుల వెంకట్, సెక్రటరీ రజిత వెంకట్, బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి ఘంటసాల : శ్రీ రామా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు తోట శ్యామ్ కిషోర్ నాయుడు సామాజిక సేవలు అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ బేతేలు ఆర్చి బిషప్ షద్రక్ తెలిపారు. శుక్రవారం ఘంటసాల లోని పెంతెకోస్తు చర్చలో 50 మంది విశ్వాసులకు దాత శ్యామ్ కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. బిషప్ షద్రక్ మాట్లాడుతూ శ్యామ్ కిషోర్ నాయుడు గత మూడు దశాబ్దాలకు పైగా దివిసీమలో పలు చర్చిలలో పాస్టర్లు, విశ్వాసులు, పేద ప్రజలకు ఆర్థిక సాయం చేస్తు న్నారని ఆయనను ప్రశంసించారు. శ్యామ్ కిషోర్ నాయుడు కుమారుడు శ్యామ్ కష్ణ, పాస్టర్లు ప్రేమ్ చంద్ , కె.ఎస్ పాల్ , సిహెచ్ దానియేలు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు అభినందన సభ

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండల తహసీల్దార్ మొరల సత్యనారాయణ పదోన్నతి పొంది డిప్యూటీ కలెక్టర్‌గా ప్రకాశం జిల్లా సివిల్ సప్లయిస్ డిస్ట్రిక్ మేనేజర్ గావెలుతున్న సందర్భంగా అబినందనసభ ఏర్పాటు చేశారు.ఈ అభినందన సభలో డి.టి కట్ట రామ్‌శివ, అర్ఐ శంకర్, సీనియర్ సర్వేయర్ శంకర్, బంటుమిల్లి ఎంపీపీ వెలివిల చిన్నబాబు, పార్టీ అధ్యక్షులు సుజ్ఞానం మహేష్, వైస్ ఎంపీపీ ఒడిమే చిన్నారి బాబు, మత్స్యకార సంఘం డైరెక్టర్ తిరుమాని శ్రీనివాసరావు, మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ పాలడుగు బాబురావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

కంకిపాడు : వైయస్సార్ తాడిగడప మున్సి పాలిటీ కొత్తగా వచ్చిన కమిషనర్ వెంకటేశ్వరావును తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు నాయకులు, కార్మికులు మర్యాద పూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈసందర్భంగా సమస్యలు పరిష్కరించాలని కార్మికులు కమిషనర్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు మండలం సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు అధ్యక్షురాలు వై సరళ, తాడిగడప మున్సిపాలిటీ సిఐటి యు కోసాధికారి చొప్పవర రత్నకరుణ, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు నాయకులు వెంకటరెడ్డి, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు నాయకులు పి దుర్గా రావు, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు నాయకురాలు పద్మ పాల్గొన్నారు.

ఓర్వలేకే ప్రభుత్వంపై విమర్శలు : ఎంఎల్ఎ సింహాద్రి

మాట్లాడుతున్న ఎంఎల్ఎ రమేష్‌బాబు

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రభుత్వం పేదలకు ఉచిత విద్య, వైద్యం అందిస్తుంటే కార్పొరేట్ శక్తులు, టీడీపీ పెత్తందార్లు ఓర్వలేక జగన్మోహనరెడ్డిపై విమర్శలు చేస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. శుక్రవారం చల్లపల్లి చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు చల్లపల్లి మండలంలో 9,077 మందికి రూ.8కోట్ల 71 లక్షలు లబ్ది చెక్కును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన సీఎం జగన్ పేదల కుటుంబాల్లో విద్యా వెలుగులు నింపేందుకు ఇంగ్లీష్ మీడియం విద్య ప్రవేశపెట్టినా, నాడు - నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చినా టీడీపీ ఓర్వలేక పోయిందన్నారు. లక్షలాది పేదలకు కోట్లాది రూపాయలు లబ్ది కలిగిస్తున్నా తట్టుకోలేక బటన్ నొక్కుడు సీఎం అని ఎగతాళి చేశారని, సీఎం జగన్మోహనరెడ్డి బటన్ నొక్కిన ప్రతిసారి రాష్ట్రంలో కోట్ల మంది పేదల బ్రతుకుల్లో వెలుగులు నిండుతు న్నాయన్నారు.

ఎంపీగా పోటీకి సిద్ధం

తమ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు ఖచ్చితంగా మచిలీపట్టణం పార్లమెంట్ సభ్యునిగా ఖచ్చితంగా పోటీ చేస్తానని సింహాద్రి రమేష్ బాబు స్పష్టం చేశారు. ఎంపీ టికెట్ కేటాయించిన జగన్మోహనరెడ్డికి ధన్యవాదములు తెలిపారు. కార్యక్ర మంలో నియోజకవర్గ వైసీపీ యువనాయకుడు సింహాద్రి వికాస్ బాబు, ఉమ్మడి కష్ణా, గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జి కడవకొల్లు నరసింహారావు, వెలుగు ఏసీ రవికుమార్, ఏపీఎం అమరేశ్వరరావు, ఎంపీడీఓ ఎన్.నాగలక్ష్మి, వైసీపీ మండల అధ్యక్షులు శీరం వెంకట సత్యనారాయణ (నాని) పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్‌సిహెచ్.శ్రీనివాస్

8న ఆశాల చలో విజయవాడను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - విజయవాడ : ఆశ వర్కర్స్ యూనియన్ ఎన్టీఆర్ జిల్లా విస్తత స్థాయి సమావేశం రాణిగారితోటలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో పి జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ ఆశ వర్కర్లు ఎదుర్కొనే న్యాయమైన డిమాండ్లు పరి ష్కారం చేయాలని, అందుకు ఈనెల 8 న జరిగే చలో విజయవాడ కార్యక్రమంలో ఆశ వర్కులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా కోశాధికారి పి.శ్రీలక్ష్మి జిల్లా నాయకులు హవేలీ కుమారి, శ్యామల ,పద్మ ,వనజ ,భీమాల లక్ష్మి , దయామణి పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలని ఎంఎల్ఎకు వినతి

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: సమస్యలు పరి ష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని రైతులకు ఎమ్మెల్యే వంశీ భరోసా ఇచ్చారు. మండల కేంద్రమైన బాపులపాడు వైసీపీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం కష్ణా జిల్లా వైసీపీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు యర్రంశెట్టి రామాంజనేయులు ఆధ్వర్యంలో బొమ్ములూరు గ్రామానికి చెందిన రైతులు పలు సమస్యలు ఎమ్మెల్యే వంశీ దష్టికి తీసుకువచ్చి వినతి పత్రం అందజేశారు.గ్రామంలో ఇటీవల జరిగిన రీ సర్వేలో కొన్ని అవకతవకలు జరిగాయని వాటి పైన రెవెన్యూ అధికారులతో మాట్లాడి తమకు న్యాయం చేయాలని రైతులు ఎమ్మెల్యే వంశీకి విన్నవించుకున్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వంశీ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్య పరిష్కారం కోసం కషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మండల వైసీపీ అధ్యక్షుడు నక్క గాంధీ, కన్వీనర్ అవిర్నేని శేషగిరిరావు, ఎంపీపీ యరగొర్ల నగేష్, జడ్పిటిసి కొమరవల్లి గంగాభవాని, బాపులపాడు గ్రామ సర్పంచ్ కమలాకిరణ్, కష్ణాజిల్లా వైసీపీ యువజన విభాగం ఉపాధ్యక్షులు ఎర్రం శెట్టి రామాంజనేయులు, కష్ణాజిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు కొమరవల్లి కిరణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా ? : శేషుబాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ నాలుగేళ్ల ఎనిమిది నెలలలో ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు చేసిన అభివద్ధిపై ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు బహిరంగ చర్చకు రావాలని జనసేన అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు సవాల్ విసిరారు. శుక్రవారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగో విడత ఆసరా కార్యక్రమం వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే సంక్షేమ కార్యక్రమాల అమలు అభివద్ధిపై గోరంతల కొండంతలు చేసి మాట్లాడారని అన్నారు. కోడూరు మండలం కోటగుండం ప్రాంతంలో నీరు అందక నాలుగు నుంచి ఐదు వేల ఎకరాలు పంట ఎండిపోయిన విషయం ఎమ్మెల్యేకి తెలియదా అని ప్రశ్నించారు. ఎంపీటీసీ బప్పన భాను, మండల పార్టీ కార్యదర్శి తుంగల నరేష్, కోసూరి అవినాష్, గౌస్, రోహిత్ గరికపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

మతసామరస్యానికి ప్రతీక గుణదల మాత పుణ్యక్షేత్రం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దక్షిణ భారతదేశ:లోనే అతిపెద్ద రెండో కతోలిక పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతున్న గుణధల మాత పుణ్యక్షేత్రం మత సామరస్యానికి ప్రతీకకగా నిలుస్తుందని గుంటూరు మేత్రాసనం రెవరెంట్ ఫాదర్ గోవిందు రాయన్న అన్నారు. గుణధల మాత నూరు వసంతాల మహోత్సవ నవదిన ప్రార్ధనలలో భాగంగా శుక్రవారం సాయంత్రం మూడవ రోజు జరిగిన నవదిన ప్రార్ధనలకు ముఖ్య అతిథిగా రాయన్న హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మరియమాతను దేవుడు ఆధ్యాత్మిక తల్లిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. మరియమాత ప్రార్ధన సహాయం ద్వారా ఎన్నో అద్భుతాలు జరిగాయన్నారు. విజయవాడ కతోలిక పీఠం మోన్సిగ్నోర్ రెవరెంట్ ఫాదర్ ముప్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు మాట్లాడుతూ ఈసంవత్సరం జరిగే మహోత్సవాలు శతాబ్ది వేడుకలు కావడంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. మరో వారం రోజులలో మోత్సవాలు ప్రారంభంకానున్నాయని దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ దామాల విజయకుమార్, ఫాదర్ జాన్ పీటర్, పుణ్యక్షేత్రం సహాయ గురువులు కె.సునీల్‌బాబు, బి.రవికుమార్, కె.ప్రతాప్, మఠకన్యలు, పలువురు గురువులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను శుక్రవారం విశాఖ శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి వారు శ్రీ శ్రీ శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వారు ఆలయానికి విచ్చేశారు. ఆలయానికి విచ్చేసిన స్వామికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామీజీ వారితో పాటుగా రాష్ట్ర దేవాదాయశాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ విచ్చేశారు. అనంతరం స్వామిజి వారు శ్రీ అమ్మవారిని దర్శనం చేసుకొని, పూజలు నిర్వహించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం ఆలయ వేద పండితులు, అర్చకుల వారు స్వామీజీ వారికి వేదస్వస్తి పలికారు. అనంతరం ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, అధికారులు స్వామీజీ వారికి శ్రీ అమ్మవారి ప్రసాదం, పండ్లు సమర్పించగా, స్వామీజీ వారు అందరికీ అనుగ్రహభాషణం చేశారు.

బాలోత్సవం కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు బాలోత్సవం ద్వితీయ పిల్లల పండుగ కర పత్రాలను స్థానిక జయకష్ణ ఆసుపత్రిలో డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరరావు బాలోత్సవ కమిటీ సభ్యులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరువూరు బాలోత్సవాన్ని గత సంవత్సరం నిర్వహించినట్లుగా ఈ సంవత్సరం కూడా తిరువూరు శ్రీవాహినీ ఇంజనీరింగ్ కళాశాలలో ఫిబ్రవరి 17న నిర్వహించటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం.హరికృష్ణ, సభ్యులు గుళ్లపల్లి, వెంకటరత్నం, ఎల్.గంగాధర్, కె.పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి - కంచికచర్ల : విజయవాడ పార్లమెంటు టిడిపి నాయకులు కేశినేని ఫౌండేషన్ చైర్మన్, కేశినేని శివనాథ్ (చిన్ని), నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కంచికచర్లలో శుక్రవారం ఆత్మీయ కలయిక పేరిట పలువురు నేతలను కలిశారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలు, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, రానున్న ఎన్నికల అంశాలపై ఇరువురు నేతలు మాజీ ఎంపిపి మల్లెల పుల్లయ్య బాబు, మాజీ సర్పంచ్ గద్దే ప్రసాద్, టిడిపి నాయకులు పుల్లగూర ప్రభాకరరావును వారి స్వగృహాల్లో కలుసుకొని సుదీర్ఘంగా చర్చించారు.

'సయ్యద్ కార్పొరేషన్' హామీ అమలుకు వినతి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : రాష్ట్రంలో ఎటువంటి రిజర్వేషన్లకు నోచుకోకుండా ఉన్న సయ్యద్ ముస్లింల అభ్యున్నతి సయ్యద్ కార్పోరేషన్ ఎర్పాటు చేస్తానన్న హామీని సిఎం జగన్ మర్చిపోయారని ముస్లిం మతగురువుల, పీఠాధిపతులు సయ్యద్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షా మొహమ్మద్ అక్మల్ పీరాన్ మురాది అవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నగరంలోని గవర్నర్ పేటలోని ఒక హోటల్ లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పీఠాధిపతులు సమవేశం ఎర్పాటు చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ అక్మల్ పీరాన్ మాట్లడుతూ రాష్ట్రంలో ముస్లింలలో సయ్యద్ ఇంటిపేరున్నవారు ఎటువంటి రిజర్వేషను పరిధిలోకి రానందున గత ఎన్నికలకు ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దష్టికి తీసుకుని వెళ్లామన్నారు. అయన స్పందించి సయ్యద్ ల కోసం ఒక ప్రత్యేక కార్పోరేషన్ ఎర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో సయ్యద్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉరవకొండ పీఠాధిపతి సయ్యద్ కుతుబుద్దీన్ ఖాదరీ తఖీ బాబా, ఎల్లార్తి సజ్జదా నషీన్ సయ్యద్ నూరుబాబా హుస్సేనీ ఖాద్రీ, షామ్స్ ఆలం సజ్జదా నషీన్ సయ్యద్ కుమైల్ అష్రఫ్ హుస్సేనీ, గుత్తి సయ్యద్ అన్వర్ పాషా ఖాదరీ, ఆదోని పీఠాధిపతి సయ్యద్ తాహిర్ ఖాదరీ , రాష్ట్ర వక్ఫ్ బొర్డు సభ్యులు సయ్యద్ షఫీ అహమ్మద్ ఖాద్రి, కడప, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, తిరుపతి, అనంతపురం, సత్యసాయి జిల్లాల సయ్యద్ వర్గానికి చెందిన తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పశ్చిమ అభ్యర్థి ఆసిఫ్‌ను గెలిపించాలి

40 డివిజన్‌లో వైసీపీ ఆత్మీయ సమావేశంలో కార్పొరేటర్ యరడ్ల

మాట్లాడుతున్న పశ్చిమ ఇన్‌చార్జ్ షేక్ ఆసీఫ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుండి మైనార్టీ నాయకులు షేక్ ఆసీఫ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించటానికి అందరం కృషి చేయాలని 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి పార్టీ శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ 40 డివిజన్ కార్పొరేటర్ యారడ్ల ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో భవానీపురం విజేత హైస్కూల్ సమీపంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద శుక్రవారం పశ్చిమ నియోజకవర్గం వైసిపి ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైసిపి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త షేక్ ఆసిఫ్ పాల్గొన్నారు. తొలుతగా ఆసీఫ్‌కు 40 డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి, ,వైసిపి నాయకులు దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆసిఫ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమం, అభివద్ధి సమపాళ్లల్లో చేస్తున్నారని అందుకే ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. స్థానిక కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ డివిజన్లో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలతో పాటు జగనన్న ప్రవేశపెట్టిన ఇళ్ల స్థలాలు ఇచ్చామన్నారు. డ్రైన్లు, సిసి రోడ్లు, వాటర్ ట్యాంక్ నిర్మాణాలు ఎన్నో కార్యక్రమాలు చేశామన్నారు. రానున్న ఎన్నికలలో మనమంతా ఓటు వేసి పశ్చిమంలో ఆసీఫ్‌ను, జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు సీనియర్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

విజయవాడ పశ్చిమ సీటు నాకు కేటాయించాలి : జనసేన నేత గయాజుద్దీన్



మాట్లాడుతున్న గయాజు ద్దీన్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రానున్న ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టిక్కెట్‌ను ముస్లిం సామాజికవర్గానికి చెందిన తనకు కేటాయించాలని జనసేనాని పవన్ కళ్యాణ్, టిడిపి అధ్యక్షులు చంద్రబాబుకు జనసేన నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ ఛైర్మన్ షేక్ గయాజుద్దీన్ (ఐజా) విజ్ఞప్తి చేశారు. శుక్రవారం భవానీపురంలోని మసీదు రజా వీధిలో అన్నా సాయి గార్డెన్స్‌లో గయాజుద్దీన్ ఆధ్వర్యంలో ముస్లీం మైనార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది. మసీదే రజా కమిటీ ప్రెసిడెంట్ ఖలీల్, సెక్రటరీ సాదిక్, పెద్దలు భాషాభాయ్ తదితరుతో పాటుగా పలువురు ముస్లిం ప్రముఖులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో గయాజుద్దీన్ మాట్లాడుతూ జనసేన-టిడిపి పొత్తును అభినందిస్తూ ముస్లిం మైనార్టీలు పెద్దయెత్తున రావడం ఎంతో అభినందనీయమన్నారు. వైసీపీ పాలనలో రాజ్యాంగం ప్రకారం మైనార్టీలకు రావాల్సిన వాటా, రిజర్వేషన్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాలేదన్నారు. ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యేలు ముస్లిం మైనార్టీలకు చేసిందేమీ లేదన్నారు.. కోస్తాంధ్ర నుంచి విజయవాడ వరకూ ముస్లింలకు ప్రాతినిధ్యం ఇవ్వగలది ఒక్క విజయవాడ పశ్చిమ నియోజకవర్గం మాత్రమేనని గయాసుద్దీన్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ముస్లింలకు చేసిన న్యాయం ఏమిటో వైసీపీప్రభుత్వం శ్వేతపత్రం విడుదలచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఆత్మీయ సదస్సులో వందలాదిమంది ముస్లీం మత పెద్దలు పాల్గొనడం అభినందనీయమని అన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంకు నూతన శాఖ ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పంజాబ్ నేషనల్ బ్యాంకు విజయవాడ సర్కిల్ పరిధిలోని ప్రసాదంపాడు వద్ద 71వ నూతన శాఖను బ్యాంకు జోనల్ మేనేజర్ దీపక్ కుమార్ శ్రీవాత్సవ శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంజాబ్ నేషనల్ బ్యాంకు దేశంలోనే 2వ అతి పెద్ద జాతీయ బ్యాంకు అన్నారు. తమ బ్యాంకు శాఖలో అన్ని రకాల లోన్లు, డిపాజిట్లు, ఇతర అన్ని రకాల బ్యాంకింగ్ సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ప్రసాదంపాడు చుట్టు ప్రక్కల ప్రాంత ప్రజలు తమకు కావాల్సిన బ్యాంకింగ్ సదుపాయాలు వినియోగించుకోవచ్చని తెలిపారు. బ్యాంకు సర్కిల్ హెడ్ అభిజిత్ సిన్హా మాట్లాడుతూ తమ బ్యాంకు గృహ, వాహన, బంగారు ఆభరణాలపై అతి తక్కువ వడ్డీకి ఋణాలు అందించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ పి.సుమన్‌భాబు, బ్యాంకు సిబ్బంది, ఉద్యోగులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శామ్‌సంగ్ సాలిడ్ బ్యాటరీ విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ కంపెనీ సాలిడ్ స్టేట్ డ్రైవ్‌ల శ్రేణికి సంబంధించి 990 బ్యాటరీని ఆవిష్కరించినట్లు షోరూమ్ మేనేజర్ కె.ఎం.రామ్‌కుమార్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎప్పటికపుడు సరికొత్తగా వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా సరికొత్త ఉత్పత్తులను తీసుకువస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే మెరుగైన శక్తి, ఈవీవో గేమింగ్ సౌకర్యం, వీడియో ఎడిటింగ్ వంటి రోజువారి కంప్యూటింగ్ అనుభవాలను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. అతి అత్యంత శక్తివంతంగా పనిచేస్తుందని తెలిపారు. సెకనుకు 5వేల ఎంబీ వరకు, సెకనుకు 4200 ఎంబీ వరకు సీక్వెన్షియల్ రీడ్, రైట్ వేగంతో అమర్చబడి వినియోగదారులకు ఆదర్శవంతమైనదిగా ఉంటుందని తెలిపారు.

'టిడిపిలో ఆత్మగౌరవం లేదు'

ప్రజాశక్తి - తిరువూరు : టిడిపిలో ఆత్మగౌరవం లేకపోవడంతో అది ఉన్న వైసిపిలో చేరినట్లు మాజీ ఎమ్మెల్యే తిరువూరు నియోజవర్గ వైసిపి ఇంచార్జ్ నల్లగట్ల స్వామిదాస్ పేర్కొన్నారు. ఇన్‌ఛార్జ్‌గా ఉన్న తనతో సంప్రదించకుండా, తనకు చెప్పకుండా 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా కొత్తపల్లి జవహర్‌కు టికెట్ ఇచ్చిందన్నారు. ఆ తరువాత కూడా తనతో చెప్పకుండా దేవదత్తును నియోజకవర్గ ఇన్ ఛార్జ్‌గా నియమించారన్నారు. 30 ఏళ్ల పాటు నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటూ ఈ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తనను అవమానపరిచిన చంద్రబాబు, లోకేష్ తన ఆత్మగౌవరాన్ని దెబ్బతీశారన్నారు.

విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

కార్మిక శాఖ ఉప కమిషనర్‌కు ఎపివిటియుఎస్‌సి వినతి

వినతిపత్రం ఇస్తున్న విద్యుత్ కార్మికులు

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ (ఎపివిటియుఎస్‌సి) ఆధ్వర్యాన శుక్రవారం ఎన్‌టిఆర్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సి హెచ్.ఆశారాణికి వినతిపత్రం సమర్పించారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, నేరుగా వేతనాలు ఇవ్వాలని, వేతనాల్లో వ్యత్యాసాన్ని నివారించాలని వినతిపత్రంలో కోరారు. వేతన బకాయిలు చెల్లించాలని, కారుణ్య నియామకాలు పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. సిబిడి గ్యాంగ్‌కు రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, పీస్ రేట్ వర్కర్లు, బిల్ కలెక్టర్లు, మీటర్ రీడర్లు, ఎస్‌పిఎం అండ్ స్టోర్స్ హమాలీలు, జెన్‌కోలో పనిచేసే పీస్ రేటు కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. జెన్‌కోలో భద్రతా ప్రమాణాలు పాటించాలని, మహిళా కార్మికులకు ప్రత్యేక భద్రత కల్పించాలని తదితర డిమాండ్లపై వినతిపత్రం సమర్పించారు. తమ సమస్యలను పరిష్కరించని పక్షంలో దశలవారీ ఆందోళనలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో స్ట్రగుల్ కమిటీ నాయకులు ఎల్.రాజు, పి.అనిల్ కుమార్, ఎస్.విజయరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్, విటిపిఎస్ స్ట్రగుల్ కమిటీ నాయకులు కె.వాసుదేవన్, యం.మోహనరావు, వి.నాగరాజు, ఎస్‌కె.షంషేర్‌వలీ, యం.రవీంద్ర కుమార్, వి.రమేష్, ట్రాన్స్‌కో నాయకులు శ్రీనివాస్, కె.ప్రసాద్ రెడ్డి, సుధీర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.